మదరిండియా?

ముద్దా సురేష్

"ఎస్. మైడియర్ ఫ్లాష్! మాతృదేశం పెద్ద ప్రమాదంలో పడింది'' అన్నారు పైపుపీలుస్తూ మిలిటరీ ఇంటిలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ కురువీర్.

ఆయన ముఖంలో 'వర్రీడ్ ఎక్స్‌ప్రెషన్' క్లియర్‌గా కనబడుతోంది. ఆయన నా ముఖంకేసి చూడకుండా సాలోచనగా సీలింగ్ కేసి చూస్తూ మాట్లాడితే మదర్ ఇండియా నిజంగా ప్రమాదంలో వున్నట్లే.

''పకిస్తాన్??'' అన్నాను ప్రశ్నార్థకంగా ముందుకు వంగి.

కురువీర్ నావేపు దృష్టి మళ్ళించి అన్నారు. ''అండ్ చైనా.''

త్రుళ్ళిపడ్డాను.

పకిస్తాన్, చైనా కలిసి రెండువేపుల్నుంచీ ఒకేసారి యిండియాపై దాడి ప్రారంభిస్తే...

వెల్! ఇట్స్ రియలీ సీరియస్ ప్రాబ్లమ్.

ప్రాబ్లమ్ కాదు క్రైసిస్...
యుద్ధ సంక్షోభం...
నెహ్రూ టైంలో ఇండియాలో పనిచేసిన అమెరికన్ రాయబారి జాన్ కెన్నత్ గాల్‌బ్రెత్ వ్రాసిన పుస్తకం చటుక్కున జ్ఞప్తికొచ్చింది.
భారత్-చైనా యుద్ధం జరుగుతోంది.
"అప్పట్లో" భారత్ నావీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్సులు చాల బలహీనంగా వుండేవి. సాంకేతికమయిన అభివృద్ధి ఏమాత్రం లేదు యిండియాకు.

చైనా బార్డర్సులో మన బెటాలియన్లు గల్లంతవుతూ వున్నాయి.
ఉన్న కొద్ది విమానాలు పిట్టల్లా కూలిపోతున్నాయి.
ఎన్నో స్థావరాల్ని సునాయాసంగా కొల్లగొట్టి చైనీస్ ముందుకు చొచ్చుకు వస్తున్నారు.

అదే సమయంలో—రెండో శత్రుదేశం పకిస్తాన్ మరోవేపునుంచి పోటు పొడవడానికి నిశ్చయించుకుంది.
ఇండియా నాయకులు గాభరా పడ్డారు...
అప్పట్లో అమెరికాతో—నెహ్రూ సంబంధాలు బాగా వుండేవి.
అమెరికా సహాయం చేయడాన్కి నిశ్చయించుకొని మిలిటరీ ఎయిర్‌క్రాఫ్ట్స్ భారత రాజధానికి పంపింది. అవసరమయితే భారీయెత్తున అమెరికన్ సైనికులను సైతం పంపడాన్కి ఆ దేశం వాగ్దానం చేసింది.

పకిస్తాన్ ఎలుకతోక ముడిచి, కన్నంలోకి పరిగెట్టింది.
చైనా రాజీకి వచ్చింది.
ఇప్పుడు దరువీర్ అంటున్నదేమిటి?

అప్పటి ప్రయత్నం ఇప్పుడు కార్యరూపం దాలుస్తూ వుందా?

ఇప్పుడు మన డిఫెన్స్ ఫోర్సెస్ బ్రహ్మాండమయిన అభివృద్ధి చెందాయనడంలో సందేహం లేదు. దానికి నిదర్శనం—బాంగ్లాదేష్!

కాని రెండువేపుల్నించి యెదురయ్యే చైనా, పకిస్తాన్ల డబుల్ ఎటాక్‌ని తట్టుకొని నిలబడగలమా? తైనా అభివృద్ధిని తక్కువ అంచనా వేయడం ఆత్మహత్యాసదృశం.

"ఫ్లాష్!" కురువీర్ పిలుపుకి ఉలిక్కిపడ్డాను "ఏమిటి ఆలోచిస్తున్నావ్?"

"బాస్! ఒకోక్కసారి_నాకీ రాజకీయ నాయకులమీద ఎక్కడలేని చిరాకు పుడుతుంది. బాంగ్లాదేష్ వార్ ఐన తర్వాత ఓ యిండియన్ మేజర్ ఏమన్నాడో తెల్సా?"

"ఏమన్నాడు?"

"జనరల్ నియాజీతో మనం సంధి ఒప్పందం చేసుకోకుండా కేవలం మరో మూడురోజులు ఫైటింగ్ కొనసాగిస్తే ఈపాటికి పకిస్తాన్ పేరు కొత్త మాప్స్‌లో వుండేదికాదన్నాడు..."

"ఓహ్, స్టాపిట్" అర్చారు కురువీర్ పైకిలేచి, "ఇలాంటి చౌకబారు స్టేట్‌మెంట్స్ యిక ఎప్పుడూ నా దగ్గర చెప్పక. యిండియాకు మరో దేశాన్ని ఆక్రమించుకొనే ఉద్దేశంలేదు. వుండబోదు. ఈ నాలుగు గోడలు దాటి మరెవరికైనా నీ మాటలు వినబడే అవకాశం వుంటే నిన్ను ఈపాటికి సస్పెండ్ చేసి వుండేవాడ్ని" ఉద్రేకంగా అన్నారు కురువీర్. వెంటనే తేరుకొని "నువ్వు బాధ్యతగల ప్రభుత్వోద్యోగిలా మాట్లాడ్డం

నేర్చుకోవాలి. గూఢచారివి నువ్వు. మూడు పైసల పత్రికా సంపాదకుడివి కాదు'' అన్నారు మందలింపుగా.

''సారీసర్! అసలు ఇలాంటి సునిశితమైన 'పెద్ద' విషయాలకి, మా ఏజంట్స్ అందర్లో అనుభవజ్ఞుడూ, ఎమ్.ఐ.బి. సంస్థకు వెన్నెముకలాంటివాడూ అయిన— టాప్ ఏజంట్ ఉగ్రసేన్‌ని పిలిపించవలసినది మీరు. జూనియర్‌నయిన నేనేం చేయగలను.'' సలహా ఇచ్చాను- ఉగ్రసేన్ గొప్పతనాన్ని, అతనితో నేను గడిపిన సాహసిక క్షణాల్ని గుర్తుకు తెచ్చుకుంటూ.

కురువీర్ నోట్లోంచి పైపుతీసి, చేత్తో పట్టుకుని యిలా అన్నారు. ''షాక్! గూఢచారి ఉగ్రసేన్ ఇప్పుడు భారత దేశ రహస్యాలు అమ్ముకుంటూ పకిస్తాన్ తరపున వారి జీతంతో పనిచేస్తున్న దేశద్రోహి''—

అదిరిపడ్డాను. ''వాట్ డు యూ మీన్?'' అన్నాను సంభ్రమాశ్చర్యాలతో.

''కంగారుపడక! అది ప్రపంచం దృష్టిలో. షాక్! కథ మొదట్నుంచీ చెబుతాను. ఏజంట్ ఉగ్రసేన్ భారతదేశాన్కే వున్న ఏకైక-సాటిలేని మేటి గూఢచారి అన్న విషయం మనకు తెలుసు. మనతోపాటు పకిస్తాన్ కూడా తెల్సు.

అతనికి పూర్వం - పకిస్తాన్ నుండి ఎన్నో ఆఫర్‌లు వచ్చాయి తమలో కల్సిపోమని. ఉగ్రసేన్ నిరాకరిస్తూ వచ్చాడు. గూఢచారి కార్యకలాపాలమీద అతను ఎన్నో సార్లు పకిస్తాన్ వెళ్ళి అక్కడ మాయమై తిరిగి యిక్కడ ప్రత్యక్షమయ్యేవాడు ఇంద్రజాలికుడిలా. ఎన్నిసార్లు ప్రయత్నించినా ప్రత్యర్థులు అతన్ని పట్టుకోలేక పోయారు. పకిస్తాన్ నిద్రలో - పీడకల అయ్యాడు ఉగ్రసేన్!

తర్వాత ఉగ్రసేన్ ఓ 'కౌంటర్ ఎస్పియనేజ్' నాటకమాడడాన్కి నేను అనుమతిచ్చాను.

అదే డబుల్ ఏజంట్ గా పనిచేయడం!

పకిస్తాన్ తరఫున పనిచేస్తూ... కాదు పకిస్తాన్ తరఫున పనిచేస్తున్నట్టు నటిస్తూ ఆ దేశపు కదలికలు మనకు ఎప్పటికప్పుడు పంపడాన్కి నిర్ణయాలు చేయడం జరిగింది.

ఉగ్రసేన్ నిర్ణయాన్ని పకిస్తాన్ ఎగిరి గంతేసింది. ఆ దేశం అతన్కి పౌరసతులుపట్టింది. బ్రహ్మాండమైన వసతి, జీత, సదుపాయాలు కల్పించింది.

ఎలా నమ్మించాడో తెలీదుగానీ—ఉగ్రసేన్ను అమోఘంగా నమ్మింది పకిస్తాన్. ఇదంతా సుమారు ఆరునెలల క్రిందటి కథ.

ఉగ్రసేన్ పకిస్తాన్తో చేతులు కలిపిన మూడునెలల వరకూ ఏ రిపోర్టు రాలేదు. ఒక్కసారిగా బాంబులాంటి వర్తమానం పంపాడు. చైనా, పకిస్తాన్లు కల్సి ఒక్కుమ్మడిగా భారత్ పై దాడి చేయడానికి నిశ్చయించుకున్నాయనీ, ఆ రహస్య ఒప్పంద పత్రాలని తాను దొంగిలించి యిండియాకు చేరవేసే ప్రయత్నంలో వున్నాననీ దాని సారాంశం.

మైడియర్ ఫ్లాష్! ఆ యుద్ధవ్యూహం తాలూకు పత్రాలు మనకు లభిస్తే పకిస్తాన్, చైనాల పరిస్థితి బుడితిలో పడ్డ ఎలుకలా వుంటుందని నీకు వేరే చెప్పనక్కర లేదు. ఈ కుతంత్ర పత్రాల్ని మనం ఐక్యరాజ్య సమితి ముందు పెడితే సిగ్గుతో ఈ రెండుదేశాలూ తలవంచుకొంటాయ్. నో నేషన్ విల్ కంటిన్యూ టు సపోర్ట్ దెమ్!

మూడు నెలలనుంచీ ఆ రహస్యపత్రాలను వెంటబెట్టు

కొని రాబోయే ఉగ్రసేన్ కొరకు ఎదురుచూస్తోంది భారత్.

కాని ఉగ్రసేన్ ఆచూకీ లేదు!

వర్తమానాలు లేవు!!

ఉగ్రసేన్ ఆ పత్రాల్ని దొంగిలిస్తూ దొరికిపోయేడా?

లేక దొంగిలించిన తర్వాత పారిపోయి రహస్యంగా దాక్కున్నాడా?

దొరికిపోయి – ఉగ్రసేన్ పకిస్తాన్ కారాగారాల్లో మ్రగ్గుతున్నాడా?

అసలు అతను బ్రతికే వున్నాడా?

యిత్యాది ప్రశ్నలు మమ్మల్ని అనుదినం వేధిస్తుండగా– మొన్ననే ఓ లేఖ వచ్చింది – ఉగ్రసేన్ వద్ద నుండి.”

ఆసక్తిగా ముందుకు వంగాను.

“ఆ లేఖపై–తన పేరుమార్చి–మేమిచ్చిన చిరునామా కాకుండా — ‘టు ఎడ్రెస్’ మార్చి రాశాడు. అంటే పకిస్తాన్ నుండి భారత్ వచ్చే ప్రతి వుత్తరం సెన్సార్ అవుతోందన్నమాట! దీన్నిబట్టి ఆ దురాక్రమణ పత్రాల్ని ఉగ్రసేన్ చేజిక్కించుకున్నాడనీ – కాని దారులుమూసి వేయబడ్డంతో యిండియా రాలేక–ఎక్కడో రహస్యంగా దాక్కున్నాడనీ – ఈ డిపార్ట్మెంట్ అభిప్రాయం.

బహుశా ఏర్పోర్టులు, నౌకాశ్రయాలు, రైల్వేస్టేషన్లు మొదలైన అన్నిమార్గాలు ఉగ్రసేన్ కోసం ఎదురు చూస్తూ తీవ్రమైన కాపలా, కట్టుదిట్టాలతో వుండి వుండాలి. లేకపోతే మెరుపుతీగలాంటి ఉగ్రసేన్ ఈ పాటికి యిండియాలో వాలివుండేవాడు.

మిస్టర్ ఫ్లాష్! ఈ పత్రాలు మనకి కావాలి. యివి మనకు లభ్యంకాకపోతే — ఒప్పందంలోకి వ్యూహం

ప్రకారం డబుల్ ఎటాక్ ప్రారంభమౌతుంది. దట్ మీన్స్ మదర్ యిండియా ఈజ్ ఇన్ గ్రేవ్ డేంజర్. సో వుయ్ నీడ్ దోస్ డామ్డ్ డాక్యుమెంట్స్-ఎట్ ఎనీకాస్ట్''

అలసిపోయిన కురువీర్ వూపిరి పీల్చుకుంటూ ఆగి— లాంగ్ కోట్ జేబులోంచి ఓ ఎయిర్ మెయిల్ కవరు ప్రాడ్యూస్ చేసి నాకిచ్చారు.

కవర్ మీది ఎడ్రస్ చదివి—ప్రశ్నార్థకంగా కురువీర్ వేపు చూశాను.

''ఆ అడ్రస్ నా కజిన్ సిస్టర్ది. ఢిల్లీ శివార్లలో వున్న కార్టర్ పురంలో వుంటూంది. నాకో కజిన్ సిస్టరున్నట్టు నాకు, నా రైట్ హాండ్ ఉగ్రసేన్కూ తప్ప మరెవరికీ తెలియదు. పకిస్తాన్ గూఢచార శాఖకేకాదు భారత ప్రభుత్వాన్కి—కూడా తెలియదు. ఇప్పుడు నీకు మాత్రం చెప్పాల్సి వచ్చింది. ఇన్ని జాగ్రత్తలు తీసుకోబట్టే ఆ ఉత్తరం పకిస్తాన్ సెన్సార్ బారినుండి తప్పించుకో గల్గింది.''

తలవూపి కవర్లోని కాగితం బయటకులాగి, మడత విప్పాను.

జిన్నామాబాద్,
2 సెప్టెంబర్ '78.

అకాగ్—

క్షేమమా?

నాకు యిక్కడ వచ్చిన కొత్తలో వ్యాపారం బాగానే సాగింది. కానీ తీవ్రమైన అనారోగ్యం వల్ల బిజినెస్ యిప్పుడు కుంటుబడింది. బయట వాతావరణం ఎంతో వేడిగావుంది. బయట తిరగనివ్వటంలేదు డాక్టర్లు. ఎన్నాళ్ళు మంచంమీద వుండాలో తెలీదు, వంటరితనం

ఫీలవుతున్నాను. దయచేసి తమ్ముడు కిరణ్‌ని వెంటనే పంపించు.

ప్రస్తుత పరిస్థితుల్లో వాడితోడు ఎంతో అవసరం. ఉంటాను మరి.

లవింగ్ బ్రదర్,
S. O. సిన్హా.

క్రింది సంతకం చూసి అదిరిపడ్డాను.

S. O. సిన్హా!

సిన్హాకి ఇనీషియల్ "ఎస్"

అంటే—S. O. S.

పర్వతంలాంటి ఓడ నిస్సహాయంగా సముద్రగర్భంలో మునిగిపోయేముందు పంపుతారు S.O.S. సిగ్నల్.

బ్రహ్మాండమైన విమానం — మట్టిబొమ్మలా నేలకు గుద్దుకోబోయే ముందు పంపుతుంది S.O.S. సిగ్నల్!!

ఆ కోడ్ అర్థం 'వెంటనే వచ్చి ఆదుకోమని!'

సందేహంలేదు. ఉగ్రసేన్ పీకలదాకా ఆపదలో మునిగివున్నాడు. అయితే అతని కాళ్ళక్రింద వున్నది ఊబినేల కాబట్టి నేను మరింత వేగంగా వెళ్ళాలి.

ఫ్రమ్ ఎడ్రస్ లేదు.

రిస్క్ లేకపోతే ఇచ్చివుండేవాడు!

ఎక్కడ వెతకాలి నేను??

శాంత, గంభీర కంఠంతో అన్నారు కురువీర్. "ప్లాష్! ఆ ఉత్తరం చదివిన తర్వాత నీకు అర్థమయ్యేవుంటుంది, నిన్ను సెలక్ట్ చేసుకున్నది నేను కాదనీ, ఉగ్రసేన్ అనీ. నీశక్తి సామర్థ్యాలమీద అతనికి పరిపూర్ణ నమ్మకముంది."

"మరో విషయం. ఇండియన్ హాండిక్రాఫ్ట్స్ పకిస్తాన్‌లో అమ్మే పెద్దవ్యాపారం చేసేవాడు ఉగ్రసేన్.

అఫ్‌షోర్స్-ఇళ్ళు కవరింగ్ జాబ్! అక్కడి డీలర్ అడ్రస్ యిస్తాను. అక్కడ్నుంచే ప్రారంభించాలి నీ ఇన్వెస్టిగేషన్! అంతకంటే మనవద్ద ఆధారాలు లేవు.''

తల వూపాను ఫ్రెష్ సిగరెట్ వెలిగిస్తూ.

''ఫ్లాష్! ప్రస్తుత పరిస్థితులుబట్టి నువ్వు టూరిస్టుగా వెళ్ళే అవకాశం మాత్రమేవుంది. అంటే పదిహేను రోజులు మాత్రమే నువ్వు వుండగలుగుతావ్. నీ బాధ్యతలు ఆ టైంలోగా పూర్తి చెయ్యగలవా?''

నవ్వి ఊరుకున్నాను.

''ఫ్లాష్! చివరిసారిగా చెబుతున్నాను. నువ్వు చాల జాగ్రత్తగా వ్యవహరించాలి. ఉగ్రసేన్ లేఖనుబట్టి వాతావరణం వేడిగా వున్నట్టు స్పష్టమవుతోంది. వాచ్ యువర్ బాక్-సన్! ఎయిర్‌పోర్టులో దిగిన మరుక్షణం నుండీ నీ ప్రాణాలకి గ్యారంటీ లేదు.''

''చావడమంటూ జరిగితే ఫ్లాష్ భరతమాత ఒళ్ళోనే చస్తాడు'' నవ్వుతూ లేచినిలబడ్డాను. ''బాస్! అన్నీ సిద్ధంచేయండి'' చెప్పి బయటకు నడిచాను.

2

పకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో విమానం దిగే టప్పటికి సాయంత్రం ఐదు గంటలయింది.

ఎయిర్‌పోర్ట్ నుండి టాక్సీలో బయలదేరి, హోటల్ 'ఖుష్‌బూ' ముందు దిగాను.

డీలక్స్‌రూమ్ బుక్ చేసుకుని—గదిలో ప్రవేశించాను.

నేను ఆలస్యం చేసేకొలది—ఉగ్రసేన్ మృత్యువుకు దగ్గరవుతుంటాడు.

చకచకా షేవింగ్, స్నానాదులు పూర్తిచేసి డార్క్ షాడే లైట్‌బ్లూ సూట్ ధరించాను. సూట్‌కేస్ రహ

స్పృటరలోంచి 'యిటాలియన్ రెబెట్టా' తీసి ఛాతీకేడం వేపు హోల్స్టెర్లో అమర్చాను. పకిస్తాన్ కరెన్సీ పర్సునిండా నింపుకున్నాను.

అద్దంలో నా గెటప్ని మరోసారి పరీక్షించుకొని ఈల వేసుకుంటూ లిఫ్ట్ వేపు నడిచాను.

మరో పదినిముషాల్లో నేనెక్కిన టాక్సీ ఓ బ్రహ్మాండమైన షాప్ ముందు ఆగింది. టాక్సీలోంచి షాప్ వేపు పరిశీలనగా చూసాను.

"అల్లాడిన్ హాండిక్రాఫ్ట్స్ ఎంపోరియం" అన్న నియాన్ లైట్ల బోర్డు ప్రకాశవంతంగా వెల్గుతోంది.

ఉగ్రసేన్ — భారతదేశ కళాకారులు చేతితో మలచిన అపూర్వ వస్తువుల్ని ఈ షాప్కు అమ్మేవాడు.

నాక్కావల్సిన అడ్రసు, నా పరిశోధనకు ఉన్న ఏకైక ఆధారం యిదొక్కటే.

టాక్సీ ఫేర్ చెల్లించి యెంపోరియంలోకి నడిచాను, రెండువేపులా చకచకా పరిశీలిస్తూ. వందలాది దేశ, విదేశ హాండిక్రాఫ్ట్ వస్తువులు ఆ షాపులో అందంగా అలంకరించబడ్డాయి. చాల విశాలమైన షాప్ అది.

షాప్ అనేకంటే ఎగ్జిబిషన్ హాల్ అంటే బావుంటుందేమో.

లోపల నలుగురు సేల్స్మన్లు, ఒక సేల్స్ గర్ల్-కాష్ బాక్స్ దగ్గర మరో అమ్మాయి వున్నారు.

"వెల్కమ్ సర్! మా దగ్గర అన్ని ఏషియన్, యూరప్ దేశాల హాండిక్రాఫ్ట్స్ వున్నాయి. మే ఐ నో యువర్ ఛాయిస్ సర్?" అంది చిరునవ్వుతో కాష్గర్ల్ లేచి నిలబడుతూ.

కుడివేపు డిస్ప్లే కౌంటర్ వెనకగా వున్న ఒకేఒక

సేల్స్‌గర్ల్ నాకేసి తదేకంగా చూడ్డం గమనించి వులిక్కి-పడ్డాను.

ఆమె చాలా అందంగావుంది.

ఆమెనుంచి చటుక్కున దృష్టి మరల్చి శాప్‌గర్ల్ కేసి చూస్తూ అన్నాను. "మిస్..."

"ఫాతిమా" అందించిందామె.

"లుక్ మిస్ ఫాతిమా! నేను నా ఛాయిస్ చెప్పే ముందు మీ ప్రొప్రయటర్ అల్లాడీన్‌ని ఓసారి చూడ వచ్చా. నేను చాలాదూరంనుండి ఆయన్ను కల్సుకో డానికి వచ్చాను."

"నో ప్రాబ్లెం సర్! ఐవిల్ రింగ్‌హిమ్" ఫాతిమా యింటర్ కమ్యూనికేషన్‌లో చకచకా ప్రొప్రయిటర్‌తో మాట్లాడసాగింది.

"మీ పేరు అడుగుతున్నారు" అందామె.

"ఓఝా — ఇంద్రజిత్ ఓఝా-ఫ్రమ్ ఇండియా!" చెప్పాను.

"మిస్టర్ ఓఝా! అల్లాడీన్ మీతో మాట్లాడతారు. ఈ హాల్ చివర అప్‌స్టెయిర్స్‌కి వెళ్ళండి. కుడివేపు మొదటి డోర్ ఆయన ఆఫీస్."

ఆమెకి థాంక్స్ చెప్పి ముందుకు నడిచాను.

యింతకుముందు నాకేసి తదేకంగా చూసిన—డిస్ప్లే కౌంటర్‌కి వెనగ్గా వున్న సేల్స్‌గర్ల్ యింకా నావేపు అలానే చూస్తోంది.

ఆమె నుదుటిమీద చెమటలువట్టాయి...

ఒక క్షణం ఆమె నవ్వి మళ్ళీ దృష్టి మళ్ళించుకుంది.

నా మెదడులో పెద్ద ప్రశ్నార్థకం వెలిసింది.

ఆమె ఎందుకు కంగారు పడుతోంది?

నిజంగా నవ్విందా?

లేక నా కళ్ళు మాజిక్ చేశాయా?

ఎయిర్ కండిషన్డ్ షాపులో ఆమె నుదుటిమీద చెమటలు ఎందుకు పట్టాయి??

తిన్నగా నడుస్తూ, మెల్లెక్కి ప్రొప్రయిటర్ గది ముందాగి మునివేళ్ళతో తలుపుమీద కొట్టాను.

"కమిన్!"...

తలుపు తోసుకొని లోపలికి నడిచాను.

అల్లాడీన్ పెద్ద మహాగని టేబుల్ వెనుక రివాల్వింగ్ ఛేర్‌లో కూర్చొని వున్నాడు. యాభై ఏళ్ళ వయసుంటుం దతనికి.

సూలకాయుడు.

బట్టతల.

కళ్ళజోడు.

తెల్లని పొడవాటి గెడ్డం.

లక్షాధికారైనా, సాదా దుస్తులు ధరించాడు. ఎడం చేతి నాలుగు వ్రేళ్ళకి పెద్దపెద్ద బంగారపుటుంగరాలు.

తెల్లటి అంగీ మెడనుంచీ కాళ్ళదాకా వుంది.

ఆ దుస్తుల్లో అతను మతగురువులా వున్నాడు.

"వెల్‌కమ్ మిస్టర్ ఓఝా!" అన్నాడతను సాదరంగా లేచి నిలబడి "సిట్ డవున్. హౌ ఎబౌట్ ఎ డ్రింక్?"

"ష్యూర్. థ్యాంక్ యూ! ఐ ప్రిఫెర్-స్కాచ్ ఆన్ ది రాక్స్" అన్నాను కుషన్డ్ ఛేర్‌లో కూలబడుతూ.

అల్లాడీన్ నవ్వి లిక్కర్ కాబినెట్ వేపు కదిలాడు. "నాకు సిక్కింరమ్ అంటే ఎంతో ఇష్టం. రెండు పెగ్గులు తాగితే గాలిలో తేలినట్లుంటుంది. యు సీ. నాలాంటి సూలకాయుడికి గాల్లో తేలడం చక్కని అనుభవం."

నవ్వి సిగరెట్ ముట్టిస్తూ అన్నాను. "యిండియన్ స్టఫ్ దొరుకుతుందా ఇక్కడ?"

"ఇట్స్ జోక్ మిస్టర్ ఓర్షా!" ఐస్ క్యూబ్స్ వేయ బడ్డ రెండు బెలూన్ గ్లాసులు టేబుల్ మీద పెట్టి ఒక దాంట్లో విస్కీ, మరో దాంట్లో రమ్ పోస్తూ నవ్వాడు అల్లాడీన్. "పకిస్తాన్ లో దొరకనిదేదీ లేదు. మీ దేశంలో ఓ హిందీ సినిమా విడుదల కాకముందే ఇక్కడి ధనికులు ఆ సినిమా తమ ఇళ్ళల్లో చూస్తారు. మీ కొత్త సినిమా పాటలు_అక్కడ తయారవ్వగానే ఇక్కడికి అతి వేగంగా వస్తాయి కాసెట్ల రూపంలో...యూనో...స్మగ్లింగ్"... అన్నాడు బాటిల్స్ కప్ బోర్డ్ లో పెట్టి తిరిగి రివాల్వింగ్ ఛేర్ లో కూర్చుంటూ అల్లాడీన్.

ఇద్దరం ఛీర్స్ చెప్పి డ్రింక్స్ సిప్ చేయసాగాం.

"స్ట్రాంగ్!" అన్నాడు అల్లాడీన్ రెండు గుక్కలు రమ్ము తాగి ఆనందంగా నవ్వుతూ. "యిప్పుడు చెప్పండి మీకే రకం పోంఒగ్రాఫ్ట్ కావాలి? ఏ దేశంలో తయారైన దైనా ఇక్కడ పబ్లిగ్గా అమ్ముతాం. అఫ్ కోర్స్...విత్ ఆల్ ది టాక్సెస్..."

"మిస్టర్ అలాడీన్! ఉగ్రసేన్ ఎక్కడ?" అన్నాను చేతిలోని విస్కీ గ్లాసును వేళ్ళమధ్య తిప్పుతూ.

అల్లాడీన్ చేతిలోని గ్లాసు త్రుళ్ళిపడి రమ్ము టేబుల్ మీదికి ఒలికింది.

"అయామ్ సారీ!" అన్నాడతను తడబాటు కప్పి పుచ్చుకొనే ప్రయత్నంలో తేలిగ్గానవ్వేస్తూ "ఓల్డ్ ఏజ్! —మీరు ఉగ్రసేన్ స్నేహితులా?"

"అవును. ఆరునెల్ల క్రితం ఉగ్రసేన్ పకిస్తాన్

వచ్చాడు. మూడేళ్లనుంచి_అతనివద్ద నుండి ఉత్తరాలు లేవు. మీకు తెలిసే వుండాలి. అతనెక్కడ వున్నాడు ప్రస్తుతం?'' అడిగాను వేగంగా.

అల్లాడీన్ గ్లాసు ఖాళీచేసి భుజాలెగరేసాడు.

''లుక్ మిస్టర్ ఓఝా! ఉగ్రసేన్, నేనూ ప్రాణ స్నేహితులం. అతను పంపిన వస్తువులవల్లే నా వ్యాపారం యింత బాగా నడుస్తోంది. కొత్తవెరైటీ సాంపిల్స్ పట్టుకొని పకిస్తాన్ వస్తానని ఆర్నెల్ల క్రితం లేఖ రాశాడు నేన. యిప్పటికీ_అతనికి నెలకో వుత్తరం రాస్తున్నాను. నా దగ్గర స్టాక్ అయిపోయింది. అమెరికన్ టూరిస్టులు యిండియన్ హాండిక్రాఫ్ట్స్‌ని ఎగరేసుకుపోతున్నారు...''

''మిస్టర్ అలాడీన్! ఎగ్జాక్ట్‌గా మీరు చెప్పబోయే దేమిటి?'' నా గొంతులో విసుగుదల ధ్వనించింది.

...అలాడీన్ సిగరెట్ ముట్టించుకొని పొగవదుల్తూ అన్నాడు. ''నేను చెప్పేది నిజం. ఉగ్రసేన్‌ని నేనుచూసి సంవత్సరమయింది. అతను ఆర్నెల్లక్రితం పకిస్తాన్ వస్తే నన్ను తప్పక కల్సివుండేవాడు. కాని ఉగ్రసేన్ రాలేదు. మీరు పొరబడ్డారు. హి ఈజ్ నాట్ యిన్ పకిస్తాన్.''

నా ఒంట్లో నిరుత్సాహం ఒక్కుమ్మడిగా ఆవహించింది. నాకు దొరికిన ఒకే ఒక ఆధారం అల్లాడీన్. అతను నిరాధార మయ్యాడిప్పుడు.

నా యిన్వెస్టిగేషన్ మొదట్లోనే విఫలమయింది.

ఉగ్రసేన్‌ని ఆదుకోడం ఎలా?

తద్వారా భారతదేశాన్ని యుద్ధం బారినుండి ఎలా కాపాడాలి?

మూడు మూపాయల నోటులా, అల్లాడీన్ మాటలు అసహజంగా వున్నాయి.

అల్లాడీన్ అబద్దాల వెనుక పకిస్తాన్ గూఢచారుల ప్రమేయం వుండివుండొచ్చు. అది నిజమైతే అల్లాడీన్ చేత నిజం చెప్పించడం కష్టం!

"ఉగ్రసేన్ ఆర్కెల్లక్రితమే పకిస్తాన్ వచ్చాడన్నది నిజం. జ్ఞాపకం తెచ్చుకోండి మిస్టర్ అల్లాడీన్."

పెదవి విరుస్తూ నిస్సహాయంగా భుజాలెగరేశాడు అల్లాడీన్. "ఉగ్రసేన్ నా స్నేహితుడు మిస్టర్ ఓఝూ! అతను కల్సుకుని వుంటే సరుకులు పంపమని నెలకో వుత్తరం ఇండియాకు రాయను. ఆ లేఖల కాపీలుకూడా నా దగ్గర వున్నాయి."

పైకి లేచాను. "థాంక్యూ ఫర్ ది డ్రింక్" అన్నాను నవ్వేస్తూ.

"బట్ అయామ్ సారీ మిస్టర్ ఒఝూ! మీకు సహాయ పడలేక పోయాను. మీకేమైనా ఆర్టికల్ కావలిస్తే సెలెక్ట్ చేసుకోండి. నా స్నేహితుడి స్నేహితుడిగా మీకు పెద్ద డిస్కౌంట్ ఇస్తాను"

"ష్యూర్! పర్షియన్ ఆర్టికిల్ ఒకటి తీసుకుంటాను."

"అయితే యింటర్కంలో కౌన్గర్ల్కి చెప్తాను. మీరు వెళ్ళి వస్తువులు చూడండి."

తలుపు మూసి, మెట్లు దిగి హాల్లోకి వచ్చాను.

అంతకు ముందు నాకేసి తదేకంగా చూసిన సేల్స్గర్ల్ వేపు నడవసాగాను. ఆమె నాకోసం ఎంతో ఎక్సైట్ మెంట్తో ఎదురుచూస్తోందని గ్రహించాను.

గులాబీరంగు గౌనులో ఆమె సౌందర్యం ముద్దొస్తోంది.

"మిస్..." ఆగిపోయాను పేరు తెల్సుకోవాలని.

"మాయాశ్రేష్ఠ" అందామె.

చక్కని అందంతో — తీయని కంఠంగల స్త్రీలు తక్కువ.

ఆ రెండింటి మేళవం మాయా శ్రేష్ఠ.

ఆమె బెదురుచూపులు, ఆమె అందాన్ని రెట్టింపు చేస్తున్నాయి.

“యూ మీన్ మీరు ఈ దేశం...”

తల అడ్డంగా ఊపిందామె. “నేపాల్. వ్యాపారులు ఇక్కడ స్థిరపడ్డారు. సార్! మీకేం కావాలో చూడండి. అవి యిటాలియన్ - ఇవి పర్షియన్.” అంటూ గ్లాస్ కేసెస్ లోని రకరకాల వస్తువులను చూపించసాగింది.

“ఆ పర్షియన్-ఉమర్ ఖయ్యాం బొమ్మ తియ్యండి హౌ మచ్?” అన్నాను.

“రెండు వేలు” అంటూ ఆ బొమ్మ నాకందించిందామె. విచిత్రమైన చెక్కతో, నగిషీలు చెక్కబడి తయారు చేయబడిందది. చేతిలో పట్టుకుని ఆ వస్తువును పరిశీలిస్తుండగా ఉలిక్కిపడ్డాను. సన్నగా గొణుగుతోంది మాయా!

“ఏజంట్ ఫ్లాష్! మిమ్మల్ని గుర్తించాను. ఉగ్రసేన్ ఎక్కడ వున్నాడో చెబుతాను... రాత్రి పదిగంటలకు... షెహనాయ్ క్లబ్... ఇక వెళ్ళిపోండి.”

షాక్ నుండి గబగబా తేరుకున్నాను.

“మిస్ మాయా! ఇది పాక్ చేయించండి!” బొంగురుగా అన్నాను.

“థాంక్యూ సర్! మీది లవ్లీ సెలెక్షన్” అందామె.

“నా ఆరాధ్య పురుషుడు ఉమర్ ఖయ్యాం” నవ్వి ఆమె కళ్ళలోకి చూస్తూ చిన్నగా తల పంకించి—కాష్ గర్ల్ వేపు నడిచాను.

రెండువేల పకిస్తాన్ కరెన్సీ తీసి ఆమె ముందు పడేశాను. బాస్ వరువీర్ ఈ బిల్లు చూస్తే రంకెలేస్తాడు.

"నో సర్" అంది కామర్స్ ఫాతిమా. "పదిహేను వందలు చాలు. అల్లాడీన్ ఆర్డర్స్" అంది నవ్వుతూ ఐదు వందలు తిరిగి ఇచ్చేసి.

వెనక్కి చూడకుండా, పాకింగ్ పట్టుకొని ముందుకి నడిచాను.

ప్లాట్ ఫాంమీద నా కళ్ళు ఠక్కున ఆగిపోయాయి.

...అప్పటిదాకా ఎలక్ట్రిక్ స్తంభాన్ని ఆనుకుని నా కేసి పరిశీలనగా చూస్తున్న ఓ ఎర్రటోపి మనిషి గభాలున న్యూస్ పేపర్ ముఖానికి అడ్డంగా పెట్టుకున్నాడు.

నా మస్తిష్కంలో ప్రశ్నలు తలెత్తాయి.

అతన్ని ఇంతకు ముందు ఎక్కడో చూశాను.

ఎక్కడ?

మెదడుకి పని కల్పించాను. చటుక్కున గుర్తొచ్చింది.

అతన్ని చూసింది ఎక్కడో కాదు.

ఇక్కడే!

షాపులోకి వెళ్ళబోయే ముందు.

ఎఱ్ఱటోపీ - మూలాన గుర్తు వుంది.

మాయాశ్రేష్ఠ నాతో రహస్యంగా మాట్లాడ్డం అతను గుర్తించాడా? ఒక్క విషయంలో మాత్రం నా కను మానం లేదు.

పకిస్తాన్ గూఢచారులు నా వెనకబడ్డారు!

3

షెహనాయ్ క్లబ్!

రాత్రి సరిగ్గా 9-50 నిముషాలయింది...

డిమ్ లైట్ల వెలుగులో ఓ మూలగా కూర్చొని మిస్. నగీనా నృత్యం యాంత్రికంగా తిలకిస్తూ, అసహనంగా ఎదురు చూస్తున్నాను మాయాకోసం.

మరో పది నిముషాల్లో మాయా రావాలి.

ఆమె చిక్కుల్లో పడితే నా పరిశోధన ఆగిపోయినట్లే.

ఉగ్రసేన్ వునికి తెలిసిన ఒకే వ్యక్తి - మాయ.

రెండు రోజులకు ఓ జాగ్వార్ కారుని అద్దెకి తీసుకొని షెహనాయ్ క్లబ్‌కి వచ్చాను.

నా కారుని మరో కారు ___ నీడలా వెంటాడ్డం గమనించాను. అయితే వెంటాడే కారులోని వ్యక్తి-ఎబ్బెటోపీ మనిషి కాదు.

మరో బోడిగుండు వ్యక్తి - అంటే ఎబ్బెటోపీ మనిషి మాయాను వెంటాడుతున్నాడా?

బోడిగుండు వ్యక్తి క్లబ్ బయట ఆగిపోటం గమనించాను. అతను లోపలికి రాలేదు.

వాచీ చూసుకున్నాను. సరిగా పదిగంటలయింది.

చటుక్కున లేచి నిల్చున్నాను. బేరర్‌కి బిల్ పేచేసి క్లబ్ బయటకు వచ్చాను. చకచకా నడవసాగాను. అప్పుడే కనపడిందామె.

ఎదురుగావున్న మెయిన్‌రోడ్‌లోంచి గబగబా క్లబ్ వేపు నడుచుకుంటూ వస్తోంది మాయా, వానిటీబాగ్ లోంచి కర్చీఫ్ తీసి ముఖాన్ని అద్దుకుంటూ.

ట్రాఫిక్ రద్దీగావుంది.

పెద్ద పెద్ద అంగలతో నా కారువైపు నడిచాను.

డ్రయివింగ్ సీట్లో కూలబడి ధడాలున తలుపు మూసాను.

ఇంజన్ స్టార్ట్‌చేసి కారుని రాకెట్‌లా ముందుకి దూకించాను.

జాగ్వార్ రివ్వునవెళ్ళి భయంగా చూస్తూ నిలబడి పోయిన మాయప్రక్కగా ఆగింది.

"క్విక్ మాయా! గెటిన్, మనల్నెవరో ఫాలో చేస్తున్నారు" అర్చాను ఫ్రంట్ డోర్ ఓపెన్ చేసి.

మాయ తొందరగా తేరుకొని కార్లో కూర్చుంది.

డోర్ మూసి యాక్సిలేటర్ని కాలితో అదిమిపెట్టాను.

వెనకాలే, కొద్దిదూరంలో అప్పుడే స్టార్టయి ముందుకు వురుకుతున్న రెడ్ అంబాసిడార్ నాకు రియర్ వ్యూలో కనబడింది.

ఆ కార్లో వున్నది ఎవరో కాదు.

ఎల్లీటో పె, బోడిగుండు.

"మాయా! వాళ్ళను వదిలించుకొనే అవకాశముందా?" అన్నాను రియర్ వ్యూ మిర్రర్ లోంచి వెనకాల కార్ని గమనిస్తూ.

"కొద్దిదూరంలో కుడివైపు ఓ సందు యెదురౌతుంది. ఆ సందునుండి మూడువైపులా రకరకాల దార్లున్నాయి. పైగా ఆ ఏరియా చీకటిగా వుంటుంది. అక్కడ సులువుగా వదిలించుకోవచ్చు వెనకాల కారుని."

ట్రాఫిక్ హెవీగావుంది.

హార్న్ మోగిస్తూ జాగ్వార్ స్పీడ్ పెంచాను.

ప్రత్యర్థుల అంబాసిడార్ కి ఇప్పుడు ఫర్లాంగుదూరంలో వున్నాం.

కారుని సర్రున కుడివేపు సందులోకి కోశాను.

ఆ సందు చీకటిగా, నిర్మానుష్యంగా వుంది.

హెడ్ లైట్ల వెలుతుర్లో లోపలికి వేగంగాపోనిచ్చేను.

అటూయిటూ దారులు కనబడుతున్నాయి.

"క్విక్. యింకా ముందుకి పోనివ్వండి, మూడురోడ్ల జంక్షన్ కి వస్తాం. అప్పుడు లెఫ్ట్ కి తిప్పండి. ఊరిచివర ఖలీఫాపహాడ్ కి చేరుకోవాలి మనం. అక్కడే మా గ్రసేన్ వున్నది." అందామె.

"మాయా! నన్ను 'అండీ' అని పిలవడం మానేయాలి. ఓ.కే?"

చిన్న గానవ్వి తెలవూపిందామె.

రెండు నిమిషాల్లో జంక్షన్ దాటి పూరిబయటకు ప్రయాణిస్తున్నాం...

వెనక్కి చూశాను.

కనచూపు మేరలో యెలాంటి హెడ్ లైట్స్ కనబడ లేదు.

హైవేమీద విద్యుద్దీపాల కండిషన్ బాగులేదు. అత్యంత మెలుకువతో డ్రయివ్ చేస్తున్నాను.

అక్కడక్కడ వెలిగే ఎలక్ట్రిక్ స్థంభాల్ని దాటుకుంటూ, జాగ్వార్ వేగంగా దూసుకుపోతోంది.

"మాయా జిస్లామాబాద్ లో యెవరెవరితో వుంటున్నావ్?"

"నేను ఒంటరిదాన్ని," చిన్నగా మూల్గింది.

నేను దృష్టి పక్కకు తిప్పాను. మాయ చెంపలవెంట కన్నీళ్ళు కారుతున్నాయి.

"ఆర్యూ ఆల్ రైట్ మాయా?" అన్నాను కంగారుగా.

"అయామ్ ఆల్ రైట్!" అందామె కర్చీఫ్ తో కళ్ళు తుడుచుకుంటూ. "అయామ్ ఆల్ రైట్ ఫ్లాష్!" అంది ఆమె మళ్ళీ "బట్ ఉగ్రసేన్ ఈజ్ నాట్ ఆల్ రైట్."

ఉలిక్కి పడ్డాను.

ఎదురుగా వస్తున్న వాహనానికి సైడ్ యిచ్చి తిరిగి ముందుకు పోనిస్తూ అన్నాను. "అంటే?"

"లెట్ మి టెల్ యు ఎవ్విరీథింగ్ ఫ్లాష్! ఉగ్రసేన్ పకిస్తాన్ నుండి డబుల్ ఎటాక్ డాక్యుమెంట్స్ దొంగి

లించిన తరువాత మాయమయ్యాడు. కాని ఒకానొక దురదృష్టకరమైన రోజున—పకిస్తాన్ ప్రత్యేక గూఢ చారి చంఘీజ్ ఖాన్‌కు దొరికిపోయాడు. ఆ రహస్య పత్రాలు దేశందాటితే వారికి యెంత ప్రమాదమో నీకు తెల్సు!

చంఘీజ్ ఖాన్ అనుచరులు—చేజిక్కిన ఉగ్రసేన్ని చితక బాదారు! చిత్రహింసలు పెట్టారు! అతన్ని చెరకు పిప్పిలా చేశారు!

జీవచ్ఛవంలా మార్చారు!

కాని ఉగ్రసేన్ పెదవి విప్పలేదు.

ఆ టాప్ సీక్రెట్ పత్రాలు ఎక్కడ దాచాడో చెప్ప లేదు.

విసిగి వేసారిపోయాడు చంఘీజ్ ఖాన్!

మరోసారి చిత్రహింస చేస్తే, పరలోకానికి ప్రయాణం కట్టే పరిస్థితిలో వున్నాడు ఉగ్రసేన్.

ఉగ్రసేన్ మరణిస్తే డాక్యుమెంట్స్ ఎక్కడ వున్నాయో తెలిసే అవకాశంలేదు. అందుచేత—టార్చరింగ్ ఆపుచేశారు.'' ఆగి సిగరెట్ పీలుస్తూ నావేపు చూసింది మాయ.

''ఫ్లాష్! ఉగ్రసేన్ లాంటిసమర్థుడైన ఏజంట్ అమెరి కన్ C.I.A.లో కాని, రష్యన్ K G.B.లో కాని వుంటారని నేననుకోను. హి ఈజ్ ఇన్‌కంపారబుల్! ఉగ్రసేన్—గాలిలో నాలుగు ప్రాణాలు కల్సిపోగా, మిగి లిన ఒక్క ప్రాణానికీ ఊపిరినే ఆహారంగా పెట్టి—ఒకా నొక రాత్రి విచిత్రంగా టార్చరింగ్ ఛాంబర్ నుండి తప్పించుకున్నాడు!!

పకిస్తాన్ సుప్రీమ్ ఏజంట్ చంఘీజ్ ఖాన్ లోక

త్రొక్కిన త్రాచు అయ్యాడు. దేశమంతా ఉగ్రసేన్ కోసం వలలు విసిరాడు.

అటు గూఢచారి శాఖా, ఇటు పోలీసు శాఖా, కేవలం ఒకే ఒక మనిషి—ఉగ్రసేన్ కోసం పిచ్చికుక్కల్లా తిరగసాగారు. దేశంనుంచి వెళ్లే ప్రతి వుత్తరం సెన్సార్—అవసాగింది.

ఒక రాత్రి ఉగ్రసేన్ ఫోన్‌లో నన్ను కాంటాక్ట్ చేసాడు. నాకు ప్రాణం లేచివచ్చినట్లయింది.

అర్ధరాత్రి—అతను రహస్యంగా దాక్కుంటున్న ఈ ప్రాంతంలోని ఖలీఫా పహాడ్‌కి వచ్చాను.

ఉగ్రసేన్‌ని చూసి 'కెవ్వు'న అరిచాను. కొద్దిక్షణాలు నా కళ్ళను నేనే నమ్మలేక పోయాను. సేన్ గడ్డం పెరిగి, చిరిగిన బట్టల్తో పిచ్చివాడిలా వున్నాడు.

కండలు తిరిగిన అతని శరీరం చీపురు పుల్లలా తయారైంది...వంటి నిండా గాయాలు_గడ్డకట్టిన రక్తం_ఎర్రని కాల్చిన వాతలు...నా ఒళ్ళు జలదరించింది...ఎముకల గూడులాంటి అతని శరీరం తీవ్ర జ్వరంతో కాలిపోతోంది. డాక్టర్ దగ్గరికి వెళ్దాం అన్నాను.

'మాయా! అటువంటి ప్రయత్నాలేమీ చేయవద్దు. అది శత్రువులకు దొరికిపోవడాన్కి దగ్గర దారి. టార్చరింగ్ ఛాంబర్‌నుండి చిత్రహింసల పాలై పారిపోయిన నేను—డాక్టర్ దగ్గరకి వెళతానని సులువుగా ఊహిస్తాడు చంఘీజ్ ఖాన్. ప్రతి డాక్టర్ నన్ను పట్టుకొని బహుమతి గెల్చుకోడాన్కి ఎదురుచూస్తూ వుంటాడు. అందుచేత ఆ ప్రయత్నం చేయొద్దు. కేవలం యేజెంట్ ఫ్లాష్‌కోసం యెదురుచూడ్డమే నీ డ్యూటీ' అంటూ శాసించాడు ఉగ్రసేన్.

తర్వాత పాలు, పళ్ళు, కొన్ని టాబ్లెట్లు పట్టుకొని వెళ్ళాను. కాని ఉగ్రసేన్ స్పృహలోలేడు. నేనెంతో కంగారుపడ్డాను. ఎన్నిగంటలనుంచి అలా కోమాలో వున్నాడో నాకు తెలియదు. అరగంట ప్రయత్నంతో అతన్ని లేపి టాబ్లెట్స్ మింగించి పళ్ళు తినిపించాను. ఆరోజే అన్నాడు ఉగ్రసేన్." ఆగి బలంగా ఊపిరి విడిచింది మాయ.

"ఏమని?" అడిగాను సిగరెట్ పీక బయటకు విసిరి.

"ఇక నేను తన రహస్య స్థలాన్కి రావడాన్కి వీలు లేదని" చెప్పసాగింది మాయ. "నేను రాకపోకలు సాగిస్తూండగా ఏదోరోజు అనుమానం వచ్చి శత్రువులు నన్ను ఫాలో అయితే ఉగ్రసేన్ దొరికిపోయే ప్రమాదం వుంది. అదే అతని నిర్ణయాన్కి కారణం. ఉగ్రసేన్ పత్రాలు ఎక్కడ దాచాడో నాకుకూడా చెప్పలేదు. నన్ను శత్రువులు చిత్రహింసలు చేస్తే సులువుగా ఆ డాక్యుమెంట్స్ రహస్యాలు చెప్పేస్తాను. ఎందుకంటే నేను శిక్షణ పొందిన గూఢచారిణిని కాదు కాబట్టి. ఇదే ఉగ్రసేన్ ఆలోచన అయివుండాలి."

తల ఊపాను. ఏదో అడగబోయేంతలో "అదే ఖలీఫా పహాడ్" అంది వ్రేలితో పెద్ద మెట్టప్రాంతాన్ని చూపిస్తూ.

కొద్ది క్షణాల్లో ఉగ్రసేన్‌ను చూడబోతున్నానన్న తలంపు రాగానే నాలో ఎక్సైట్‌మెంట్ ప్రారంభమయింది.

రోడ్డు వారగా కారు ఆపి, పొదల్లోంచి ముందుకు నడిచాం. నా చేతిలోని మినీటార్చి దారి చూపుతోంది.

కొద్ది సేపట్లో మిట్టప్రాంతం వెనకభాగాన్ని చేరుకున్నాం.

సగం కూలిపోయిన ఓ పెంకుటిల్లు శిథిలావస్థలో కన బడుతోంది. ఓ గదిముందు యిద్దరం ఆగాం.

మాయ వానిటీ బాగ్‌లోంచి తాళంచెవి తీసి గది తాళం తెరుస్తుండగా ఓ ప్రశ్న అడిగాను.

"వెనకవైపు దారివుంది-ఉగ్రసేన్ స్థలం మార్చాలనుకొంటే" అందామె.

కిర్రున తలుపులు తెర్చుకున్నాయి.

నిలబడిపోయాను! ఇద్దరం లోపలికి నడిచాం. అంతే! రాతిబొమ్మలా మనిబట్టిన - ఓ లాంతరు గుడ్డిగా వెలుగుతోంది ఆ గదిలో. ఒక స్టౌ, వో కూజా వో సిల్వర్ గ్లాసూ, ఒక దుప్పటి, సగం తిని వదిలేసిన కొన్ని యాపిల్ పళ్ళు-వాటి ప్రక్కగా నేలమీద విచిత్రమైన కోణంలో పడి వున్న అస్థిపంజరంలాంటి వో మానవాకారం......

నా గుండెల్ని ఎవరో పదునైన రంపంతో కోస్తున్నట్లనిపించింది. కళ్ళు ఆర్ద్రమైనాయి.

భారతదేశ ప్రఖ్యాత గూఢచారి దిక్కులేని బిచ్చగాడిలా వో శిథిల గృహంలో...

అప్పటిదాకా ఉగ్రసేన్‌ని పరీక్షించిన మాయ భయంగా కేకపెట్టింది ... "ఫ్లాష్! అతని హార్ట్ బీట్ దొరకడంలేదు" అందామె ఏడుస్తూ నిలబడిపోయి.

ఆమెను బలంగా లాగి, కర్కశంగా అన్నాను. "లుక్ మాయా! ఇది ఏడ్పులకు, ఓదార్పులకు హిస్టీరికల్ టిట్-బిట్స్‌కీ సమయంకాదు. వోపెన్ దోస్ బ్లడీ విండోస్ అండ్ లెట్ హిమ్ గెట్ సమ్ ఆక్సిజెన్-విల్ యూ?—ఆ పని పూర్తయిన తర్వాత నువ్వు బైటకెళ్ళి నిలబడు. నేను పిల్చేవరకూ రానవసరంలేదు. యు అండర్‌స్టాండ్?"

ఏడ్పు అణుచుకుంటూ తల వూపిందామె. గది చివరికి వెళ్ళి కిటికీలు తెరిచింది.

చల్లని గాలి ఒక్కసారిగా గదిలోకి రివ్వున వీచింది— తర్వాత ఆమె ముందు తలుపు తోసుకొని బైటకి వెళ్ళి పోయింతర్వాత నేను ఉగ్రసేన్ మీదకి వంగాను.

అతని గుండెమీద నా చేతిని బలంగా నొక్కాను. హార్ట్ బీట్ తెలియడం లేదు...

ముక్కు దగ్గర వేలుపెట్టి-అలా వుండిపోయాను.

ఊపిరి...బలహీనంగా...

నా కళ్ళు మెరిసాయ్.

"సేన్! సేన్!" పిలవసాగాను అతన్ని బలంగా వూపుతూ.

ఎంత సేపటికీ జవాబు లేదు...

అతని ఛాతీపై బలంగా అరచేతులతో రుద్దుతూ కూర్చున్నాను. తర్వాత అతని అరిచేతులు...అరికాళ్ళు...

నిర్విరామంగా పని చేయసాగాను.

గదినిండా గాలి నిండుకుని ఇప్పుడు హాయిగా వుంది.

దాదాపు పది నిముషాల తర్వాత నా ప్రయత్నం ఫలించింది.

"మ్మ్"...సన్నగా మూల్గింది ఉగ్రసేన్ ఆకారం...

నా ఆనందానికి అవధుల్లేవు...

"సేన్! సేన్!" అతని చెంపలు అటూ ఇటూ వాయించసాగాను, ఉక్కిరిబిక్కిరి అయ్యేట్టు. "కమాన్ మాన్! లుక్ అప్!"

"అఁ..." సేన్ బాధగా మూల్గాడు.

ఇంకా శరీరంలో చలనం లేదు.

నా ట్రీట్‌మెంట్-కంటిన్యూ చేశాను.

అతని శరీరాన్ని పట్టుకొని అటూ ఇటూ బలంగా వూపేశాను. "సేన్! సేన్! లుక్ అప్ మాన్! నేను— ఫ్లామ్‌ని!"...

ఉగ్రసేన్ ఊపిరి ఇప్పుడు బలంగా పీలుస్తున్నట్లు గ్రహించాను. నా ట్రీట్ మెంట్‌కి తట్టుకోలేక సన్నగా మూల్గుతూ సేన్ బలహీనంగా కళ్ళు తెరిచాడు.

నాలో ఉత్సాహం ఉరకలు వేయసాగింది. "సేన్! నేను ఫ్లాష్‌ని వచ్చాను. సరిగా చూడు. యు ఆర్ ఆల్ రైట్! కమాన్ లుక్ ఎట్ మీ!"...

సేన్ కొద్దిగా తలతిప్పాడు.

గుంటల్లాంటి అతని కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవై ఆనందం తొణికిసలాడ్డం గమనించాను.

"ఫ్లాష్! ని...జం—గా..." బలహీనంగా పల్కింది సేన్ కంఠం.

"నిజంగా నేను ఫ్లాష్‌నే! కమాన్ బ్రదర్ సరిగ్గా చూడు. మాయా నా కంతా చెప్పింది. యు ఆర్ సేఫ్. నాకేసి సరిగ్గా చూడు" దాదాపు అరిచాను.

ఆత్రంగా సేన్ తల వెనకాల చెయ్యిపట్టుకుని అతన్ని గోడవారగా కూర్చోబెట్టి—దీపం దగ్గరగా లాగాను.

వెలుగులో ఉగ్రసేన్ కళ్ళు సూటిగా నా ముఖంలోకి చూశాయి.

అతని కంటి రెప్పలు టపటపా కొట్టుకున్నాయి. మెల్లగా పెదవులు కదిలాయ్. "థాంక్ యూ ఫ్లాష్!" నూతిలోంచి వచ్చినట్టు వినబడ్డాయా మాటలు. అయినా అతని కంఠంలో తొణికిసలాడిన ఆప్యాయతను నేను గ్రహించకపోలేదు.

అతని చేయి వణుకుతూ గాల్లోకి లేచి—నా చేతిని అందుకొంది. "సేన్! నీకేం ఫర్వాలేదు. ఎలాగయినా సరే నీ ఆరోగ్యం బాగుచేయిస్తాను. మనిద్దరం యిండియా క్షేమంగా వెళ్తాం. మనల్నెవడూ ఆపలేడు. యు విల్ బి

ఆల్ రైట్ ..." పెద్దస్వరంతో ఉగ్రసేన్ ని ప్రోత్సహిస్తున్నాను.

ఉగ్రసేన్ ముఖంలో నల్లటి మేఘాలు అకస్మాత్తుగా కమ్ముకున్నాయి. అతనికి బలంగా ఎక్కిళ్ళు రాసాగాయి.

"సేన్! వాటర్ కావాలా?" అన్నాను ఆందోళనగా అతన్ని పట్టుకొని. బలంగా వస్తున్న వాంతి ఆపుకున్నట్లు ఉక్కిరిబిక్కిరి అవుతూ తల అడ్డంగా ఊపాడు సేన్. ఆసరాగా కోరికిన నా చేతిని బలంగా నొక్కిపట్టాడు.

బలంగా వెక్కుతూ విచిత్రంగా సైగ చేశాడు సేన్. వెంటనే నా చెవి అతని నోటి ఎదురుగా వుంచాను. "ఫ్లాష్ పత్రాలు...జిన్నా బ్రిడ్జి క్రింద...నాలుగో పిల్లర్...వె" అంతే!

ఉగ్రసేన్ మెడ పట్టులేకుండా వెనక్కి వాలిపోయింది...

అతని చేయి నా చేతిలోంచి జారిపోయింది.

నాలో రగిలే దుఃఖాన్ని పెదవుల వెనక బిగబట్టాను. నా కళ్ళనుండి రెండు వెచ్చని కన్నీటి చుక్కలు బుగ్గల మీదుగా జారాయి.

భారత గూఢచార సంస్థకు మేరుపర్వతంలాంటి మహావ్యక్తి యిక లేడు...

నెరవేర్చవలసిన బాధ్యత అంతా యిప్పుడు నా ఒకని మీద పడింది...

"ఫ్లాష్! ఎవరిదో కారు రోడ్డుమీద ఆగింది!" మాయ పిలుపుకు అదిరిపడి ఈ లోకంలోకి వచ్చాను. "యిద్దరు వ్యక్తులు మన కారుని పరీక్షిస్తున్నారు!"

ఆమె విసురుగా లోపలికివచ్చి ఉగ్రసేన్ శవాన్ని చూసి...ఆమె నోటిని చటుక్కున మూసాను."మాయా!

శబ్దం చేయకు. ఉగ్రసేన్ని చూడాలనే ఆతృతలో కార్ని కనబడకుండా దాయడం మరచాను. నువ్వు ఈ గది వెన నకాల దాక్కో. నేను వాళ్ళసంగతి తేల్చుకునివస్తాను" అన్నాను చేతిని తీసేస్తూ.

"ష్లావ్! వాళ్ళ దగ్గరకి నువ్వు ఒంటరిగా వెళ్ళొద్దు. వాళ్ళు కసాయివాళ్ళు" అంది నన్నడ్డగిస్తూ మాయా.

నవ్వి ఆమె భుజాన్ని తట్టాను. "వాళ్ళు కసాయి వాళ్ళయితే నేను వరల్డ్ కసాయివాళ్ళ సంఘానికి ప్రెసిడెంట్ని—నా దగ్గర పిస్తోలు వుంది కాబట్టి నేను ఒంటరి వాడ్ని కాదు. పైగా బ్రదర్ ఉగ్రసేన్ ఆత్మశాంతికి నేను కొన్ని పనులు చేయాలి. సో బీ ఎ నైస్ గర్ల్ అండ్ కీప్ క్వయిట్. విల్ యూ?"

తల ఊపిందామె. దీపం చేతిలోకి తీసుకుని 'ఉఫ్' మని ఆర్పేశాను.

చీకట్లో యిద్దరం బయటకు నడిచాం.

ఆమె ఎక్కడ వేచివుండాలో చెప్పి, ధైర్యంగా వుండమని భుజంతట్టి చీకట్లో గబగబా ముందుకు నడిచేను.

4

పొదలు, చెట్లు దాటుకుంటూ, ఒకరివెనుక వొకరు వాళ్ళు అడుగులో అడుగేసుకుంటూ శిథిలగృహం వైపు వస్తున్నారు.

వారిద్దరూ ఎవరో కాదు. ఎఱ్ఱటోపీ, బోడిగుండు.

ఎఱ్ఱటోపీ వ్యక్తి చేతిలో టార్చిలైట్ వుంది. అతను చేతివేళ్ళని టార్చికి అడ్డంగా పెట్టి అస్పష్టమైన కాంతిలో యిబ్బందిగా అడుగులు ముందుకు వేస్తున్నాడు.

వెనుక నడుస్తోన్న బోడిగుండువ్యక్తి చేతిలో పిస్తోలు ఆకారం స్పష్టంగా కనబడుతోంది.

పొదల్లోదాక్కుని ఎదురు చూస్తున్నాను.

ఓ గెరిల్లా ట్రిక్ నా బుర్రలో తళుక్కున మెరిసింది.

పన్నెండుగజాల దూరంలో వాళ్ళు నా వైపే నడుస్తూ వస్తున్నారు.

"ఎంతదూరం యింకా?" బోడిగుండు గొంతుకుడు సన్నగా వినబడింది.

"గట్టిగా మాట్లాడక. కొద్దిదూరంలో శిథిలమయిన కొంప ఒకటుండాలి. కొత్తగా వచ్చిన ఫ్లాష్‌గాడుమిగతా యిద్దరు అక్కడ వుండొచ్చు" అన్నాడు ఎఱ్ఱటోపీ.

వారిద్దరూ - చీకట్లో ముగ్గుర్ని ఎదుర్కోడాన్కి భయపడుతున్నట్లు గ్రహించాను.

వాళ్ళు 'నాలుగు గజాల' దూరంలోకి రాగానే నేను రెడీ అయ్యాను.

"ఛే..." దెయ్యంలా భీకరంగా అరుస్తూ—పొదల మధ్యనుండి ఎలుగుబంటిలా లేచి వారిముందుకు దూకాను.

"బా...బో...య్..." హడలిపోయి పొలికేక పెట్టాడు ఎఱ్ఱటోపీ, తూలి వెనక్కిపడుతూ. అతని చేతిలోని టార్చి జారిపడి నేలకు కొట్టుకుంది.

నేనాలశ్యం చేయలేదు.

పెద్దగా కరాటే షాట్ చేస్తూ గొడ్డలిలా బిగుసుకుపోయిన నా కుడికాలిని- బోడిగుంతు మోచేతికి పిడుగులా తాకించాను.

అంతే!

బోడిగుండు చేతిలోని పిస్తోలు, ఆకాశంలోకి పిచ్చికలా యెగిరింది.

అతను వంగి మోచేతిని పట్టుకుంటూ బాధగా అరిచాడు.

APS 6

మూడో ఎస్సాల్ట్ కూడా ఆలశ్యం కాలేదు.

పైనున్న చెట్టుకొమ్మను ఎగిరి అందుకుని బూటుకాళ్లతో యిద్దరిముఖాల్ని ఫెడీమని తన్నాను.

"అల్లా!" వికృతంగా అరిచారిద్దరూ ముఖాల్ని చేతుల్తో కప్పుకొని.

"అల్లా అంత త్వరగా కనబడ్రా కు త్తేకి బచ్చే!" పళ్ళు పటపట కొరుకుతూ అరచేతులు బిగించి వారిముఖాల మీద బాదాను.

ఇద్దరి ముక్కుల్లోంచి రక్తం బుసబుస పొంగి నా చేతులకి జిగటగా తగిలింది.

"బాప్రే!" అంటూ యిద్దరూ బట్టలమూటల్లా వెనక్కి పడ్డారు.

గదిలోని ఆ స్త్రీపంజరంలాంటి ఉగ్రసేన్ శవం జ్ఞాపకమొచ్చి నా రక్తం ఉడికిపోయింది. ఇద్దర్నీ పైకిలేవదీసి ఎర్రటోపీగాడి ఎడంచేయీ, బోడిగుండుగాడి కుడి చేయీ అందుకొని బలంగా వెనక్కి విరిచాను.

దశదిశలు దద్దరిల్లేలా అరిచారిద్దరూ.

ఎముకలు కరకర విరిగిన చప్పుడు... అంతే! స్పృహ తప్పి యిద్దరూ తోటకూర కాడల్లా నేలమీదకి జారి పోయారు.

అయిదు నిమిషాల్లో యిద్దరి శరీరాల్ని, నేను వచ్చిన జాగ్వార్ కార్లోకి ట్రాన్సుఫర్ చేశాను.(ఆ కారు నంబర్ ప్రత్యర్థులకి గుర్తే కాబట్టి యికదాని వుపయోగంలేదు.)

జేబులోంచి డైరీతీసి ఒకపేజీలో ఇలా రాయసాగేను.

"మిస్టర్ చంఘీజ్ ఖాన్!

చిత్రహింసలు పెట్టడంలో నువ్వొక్కడివే గొప్పవాడివి కావు. ఇక్కడ శాంపిల్సు చూడు!

ఖాన్!

ఫ్లాష్ పగబట్టాడు!

ఎదురొచ్చిన వాడ్ని కొదమసింగంలా చీల్చి చెండాడు తాడు! రెచ్చగొడితే పకిస్తాన్ని అల్లకల్లోలం చేస్తాడు!!

పాపం!

వీళ్ళిద్దరిచేతులు రిపేర్ కి పనికిరాకుండా విరిచేశాను.

జీవితాంతం అంగవైకల్యంతో "నిన్ను" తిట్టుకుంటూ గడుపుతారు.

—విష్ యూ డెవిల్ డ్రీమ్స్. —"ఫ్లాష్."

ఆ పేజీ డైరీనుండి చింపి యెర్రటోపీగాడి చొక్కా జేబులో కనబడేలా పెట్టాను. మాయా నేను మరో అర గంట శ్రమించి ఉగ్రసేన్ మృతదేహాన్ని భూస్థాపితము చేశాము.

.5

రాత్రి...

మూడున్నర గంటలయింది...

దూహానది కడ్డంగా నిర్మించబడ్డ పెద్దవంతెన - జిన్నా బ్రిడ్జి!

ఆ ప్రదేశమంతా నిర్మానుష్యంగా వుంది.

వంతెన కటూయిటూ వున్న ఫ్లాట్ ఫారాల మీద అక్కడక్కడ ముసుగుతన్ని పడుకొన్నారు బిచ్చగాళ్ళు.

నది ఒడ్డునే నిలబడి, నదిలో బ్రిడ్జికి ఆధారంగా నిర్మించబడ్డ స్థంభాలు లెక్కపెట్టాను. సరిగ్గా అయిదు కాంక్రీట్ పిల్లర్స్ వున్నాయి.

నాకో సందేహం వచ్చింది.

ఉగ్రసేన్ నాలుగో పిల్లర్ మీద ఆ రహస్య పత్రాలు దాచానని చెప్పాడు.

ఇట్నుంచి నాలుగోదా?

అట్నుంచి నాలుగోదా?

తర్కం ఆలోచించాను.

బ్రిడ్జి అవతల ఘజియాబాద్ అనే ఓ చిన్న ఊరుంది. ఇటువైపు జిన్నామాబాద్ సిటీ. కాబట్టి నాక్కావల్సింది ఇట్నుంచి నాలుగో స్థంభమై వుండాలి!

చకచకా బ్రిడ్జిమీదకి నడిచాను.

వంతెనమీదవున్న పది ఫ్లోరోసెంట్ దీపాల్లో మూడు మాత్రమే ప్రకాశవంతంగా వెలుగుతున్నాయ్.

రైలింగ్ ప్రక్కగా నడుస్తూ నాక్కావాల్సినస్పాట్ దగ్గర ఆగాను.

ఓసారి అటూయిటూ చూసి జర్కిన్ జిప్పర్ క్రిందకి లాగి, లోపల్నుంచి అయిదుగజాల నైలాన్ రోప్ తీసాను. అంతకుముందే తాడు పొడవునా ముళ్ళువేసి వుంచాను దాన్ని, జారిపోవడానికి వీల్లేకుండా.

తాడు ఒకవైపు రైలింగ్ గొట్టానికి బలంగా ముడి వేసి బిగించాను. ముడి జారితే దూహానదిలో పడతాను.

ముడిని పరీక్షించి బలంగా లాగిచూశాను.

ఇట్సాల్ రైట్!

రైలింగ్ ఎక్కి తాడుపట్టుకొని అవతలివైపుకి జాగ్రత్తగా దిగాను.

తాడుకు వేలాడుతూ, చివరకంటా జారాను.

ఎడంచేత్తో తాడుని గట్టిగా బంధించి, కుడిచేత్తో టార్చిలైట్ అందుకొని, చేయి ముందుకు సాచి స్విచ్ ఆన్ చేసాను.

కాంతి—బ్రిడ్జి అడుగుభాగంలో కాంక్రీట్ స్థంభం మీదపడి అటూయిటూ కదిలింది.

నాగుండె గొంతుకలో కొట్టుకోసాగింది.

ఎదురుగా...

వాటర్ ప్రూఫ్ ఆయిల్ స్కిన్ పేపర్లో చుట్టబెట్టబడి వున్న పాకెట్!

పకిస్తాన్ గూఢచార్ల అహర్నిశలూ వేటాడిన వస్తువు అది!

భారతదేశ భవిష్యత్తు, ఆధారపడిన కాగితాలు అవి!

రెండు దేశాల పైశాచిక కుట్రకు సాక్ష్యం ఆ పాకెట్.

చేతికి అందేంత దగ్గరలో లేదది. పాకెట్ ఉన్న స్పాట్ జ్ఞాపకముంచుకుని టార్చిలైటు జేబులో పెట్టేశాను. తాడును వేలాడుతూ మెల్లగా కదిలాను.

కాళ్ళు అటూయిటూ వూపాను.

ఇప్పుడు తేలిగ్గా అటూయిటూ వూగసాగాను.

అప్పుడే దూరంగా ఎక్కడో జీపుశబ్దం వినబడింది.

నాకు ముచ్చెమటలు పోస్తున్నాయి.

తాడుకు వేలాడుతుండడంవల్ల భుజాలు నొప్పిపుడుతున్నాయి

రైలింగ్ మీద తాడు బయటివాళ్ళకి కనబడే అవకాశం వుంది!

చివరి ప్రయత్నం...

రివ్వున వెనక్కి ఊగాను.

ముందుకు వెళుతూ, చేయిచాచడం, డేగలా పాకెట్ నందుకోడం, తిరిగి వెనక్కి ఊగడం అన్నీ వరుసగా జరిగాయి.

ఎడంచేత్తో పాకెట్ని పరీక్షించాను.

'టాప్ సీక్రెట్' అన్న ఎర్రటి అక్షరాలు కొట్టొచ్చినట్లు కనబడ్డాయి.

అంతే!

నా చెవులు చటుక్కున నిక్క బొడుచుకున్నాయి.

జీపు కీచుగా అరుస్తూ రైలింగ్ ప్రక్కగా ఆగినశబ్దం.

"బాస్! ఎక్కడో తాడు వేసుకొని అవతలివైపు దిగేరు" అన్న కంఠం...

నాగుండె దడదడ లాడుతోంది.

ఎడమచేతితో పాంటు పైకెత్తి మోకాలిక్రింద అమర్చిన రబ్బరు బాండ్ లోకి పాకెట్ ని చటుక్కున తోసి, పాంటు తిరిగి సర్దేశాను.

వంతెనమీద దడదడా బూట్లచప్పుడు.

నన్ను గుడ్డివాడ్ని చేస్తూ నాలుగు పవర్ ఫుల్ టార్చిలైట్ల వెలుగు ఒక్కసారిగా నా ముఖంమీద పడింది.

రెండు ఆకారాలు మెరుపులా వంతెనమీంచి, నీటిలోకి దుబ్బున దూకాయి.

"ఆల్ రైట్ షాఫ్! నదిలోకి దూకే పిచ్చిప్రయత్నం చేయకు. నీకోసమే అడ్వాన్సుగా నా మనుషులు నదిలోకి దూకారు. కమాన్ జాగ్రత్తగా పైకి వచ్చి - చంఘీజ్ ఖాన్ ని కల్సుకో" పాము బుసలా వినబడ్డాయీమాటలు.

నా అరిచేతులు చెమటపట్టి జారుతున్నాయి.

పకిస్తాన్ స్పెషల్ గూఢచారి చంఘీజ్ ఖాన్ నా కెదురుపడ్డందుకు ఒకందుకు భయం, ఉగ్రసేన్ ని చిత్రహింసలపాలు జేసి, మరణకారకుడైనందుకు ఆవేశం ఒక్కసారిగా నాకు కలిగాయి.

"చంఘీజ్ ఖాన్! టార్చిలైట్ల విషయంలో పకిస్తాన్ ప్రగతిని సాధించింది. స్విచ్ ఆఫ్ దోస్ గాడ్డామ్ లైట్స్! నేను పైకి వస్తున్నాను!" అరిచాను.

"గుడ్ బాయ్!" అన్నాడు ఖాన్.

మూడు లైట్లూ ఆరిపోయాయి,

6

ప్లాట్ ఫాంమీద నిలబడి చంఘీజ్ ఖాన్ వైపు చూడసాగాను.

అతని ఫోటోలు ఇంతకుముందు ఇండియన్ మిలిటరీ ఇంటలిజెన్స్ ఫైల్స్‌లో చూసాను.

ఎర్రగా, బలిష్ఠంగా ఆరడుగుల ఎత్తులో వున్నాడు చంఘీజ్ ఖాన్. నల్లటిగడ్డం, బుగ్గమీద పులిపిరికాయ, ఎర్రటి నెక్ బనియన్—వీధి రౌడీలా వున్నాడతను. వయస్సు ముప్పయి దాటివుంటుంది.

అతని చేతిలో పిస్తోలు పాము పిల్లలా మెరుస్తోంది.

"వెల్ మిస్టర్ ఫ్లాష్!" నవ్వుతూ అన్నాడు చంఘీజ్ ఖాన్ "ప్రత్యర్థులను చీల్చి చెండాడవల్సిన "సింహం" బోనులో చిక్కింది."

"వెరీ గుడ్! నేను పంపిన శాంపిల్స్ చూసావన్న మాట."

నవ్వుతూ తల వూపాడు చంఘీజ్ ఖాన్ "అవును—గంట క్రితం చూసాను. వాళ్ళిద్దర్నీ సగం సగం చంపేశావ్!"

"చెప్పానుగా—అది శాంపిల్ మాత్రమే" అంటూ చటుక్కున కుడిచేతిని పాంటు జేబులోనికి పోనిచ్చాను.

చంఘీజ్ ఖాన్, అతని ముగ్గురు అనుచరులూ మెరుపులా నామీద పడ్డారు.

"ఫ్లాష్! నో-ట్రిక్స్!" అర్చాడు ఖాన్ పిస్తోల్ మొన మెడలోకి నొక్కుతూ.

జేబులోంచి సిగరెట్ పాకెట్, అగ్గిపెట్టె తీసాను.

"ఫూల్స్ బ్రిగేడ్" అన్నాను సిగరెట్ పొగ వదుల్తూ.

లావాలా పొంగే కోపాన్ని అణగద్రొక్కుకుంటూ నావేపు చూశాడు చంఘీజ్ ఖాన్.

"ఫ్లాష్! అమాయకంగా పకిస్తాన్‌లో అడుగు పెట్టావ్. కాని ఈ దేశాన్ని దాటిపోడం నీతరం కాదు. ఉగ్రసేన్‌కి పట్టిన గతే నీకూ పడుతుంది. అతని శవాన్ని పాపం నువ్వే సమాధికట్టావ్. కాని ఈసారి నీ శవాన్ని సమాధి చెయ్యడానికి మరో భారతీయుడు వుండడు. ఇప్పుడు బుద్ధిమంతుడిలా ఆ కాగితాలు పైకితీసి, నా చేతికివ్వు."

"ఏ కాగితాలు?" అన్నాను అమాయకంగా.

"రా... కా!" అర్చాడు ఖాన్.

అంతే! రాకా అనబడే ఓ రాక్షసాకారుడు పర్వతంలా నామీద పడ్డాడు. అతని పిడికిలి బలంగా నా కడుపుని తాకింది.

రబ్బరుబొమ్మలా తూలి వెనక్కి పడ్డాను.

కడుపులో ప్రేగులు కదిలినట్లనిపించింది.

"ఆల్ రైట్! ఇస్తాను. ఆగండి" బాధగా అరిచాను.

రాకా విజయగర్వంలో పళ్ళికిలించి వెనక్కి తగ్గాడు,

"కమాన్ ఫ్లాష్!" అసహనంగా అన్నాడు ఖాన్.

తూలుతూ లేచి నిలబడి, జర్కిన్ జిప్పర్ సగం కిందకి లాగి, లోపల్నుంచి వో అరపచ్చ పాకెట్ ప్రొడ్యూస్ చేసాను.

"ఖాన్! నువ్వే గెల్చావ్" అన్నాను పాకెట్ అందిస్తూ.

"రాకా! ఆ పాకెట్ అందుకో!" ఆదేశించాడు ఖాన్. నావైపే సూటిగా చూస్తూ. అతని పిస్తోలు చేయి తొణకడం లేదు.

రాకా - పాకెట్ అందుకొని వోపెన్ చేసాడు.

మరుక్షణం అతని ముఖం మాడిపోయింది.

"బాస్! మోసం! ఇవి చిత్తుకాగితాలు" అర్చాడు ఆటవికుడిలా,

చంఘీజ్ ఖాన్ కాలనాగులా నా కేసి చూసాడు. అతని కళ్ళు అగ్నిగోళాల్లా మండుతున్నాయి. "అయామ్ సారీ ఫ్లాష్! నా సహనం నశించింది. ఇప్పుడు నీ శరీరంలోని ఒకో అవయవంలోకి ఒక్కో తూటా ప్రవేశిస్తుంది! చంఘీజ్ ఖాన్ చిత్ర హింసలకు నువ్వు గురికాబోతున్నావ్!" పళ్ళు పటపట కొరుకుతూ పిస్తోలు నా కేసి సూటిగా గురిపెట్టాడు ఖాన్. బొటనవ్రేలితో సేఫ్టీ కాచ్ ని రిలీజ్ చేసాడు.

మరుక్షణం అతని చూపుడువ్రేలు ట్రిగర్ గార్డ్ లో బిగుసుకుంది.

"ఢాం!"

అంతే!—

చంఘీజ్ ఖాన్ చేతిలో పిస్తోలు రివ్వున ఎగిరి ఝూహో నదిలో పడింది...

"ఎవ్వరూ కదలకండి. ఒక్క అడుగు ముందుకువేస్తే బుర్రలు కొబ్బరి పుచ్చెల్లా ఎగుర్తాయ్" అన్నమాటలు కటువుగా వినబడ్డాయ్.

మాయా-ప్రొఫెషనల్ కిల్లర్ లా నిలబడి వుంది. ఆమె చేతిలోని పిస్తోలునుండి ఇంకా పొగ వస్తోంది.

చంఘీజ్ ఖాన్ ముఖంలో కత్తివాటుకు నెత్తురుచుక్క లేదు.

"సైతాన్! ఎక్కడ్నుంచి వూడిపడ్డావ్?" అన్నాడతను బాధగా రక్తం కారుతున్న చేతిని పట్టుకొని.

పిస్తోలు శబ్దానికి బ్రిడ్జిమీద పడుకున్న బిచ్చగాళ్ళు, బిచ్చకత్తెలు అదిరిపడి లేచి, విషయం గ్రహించి ప్రాణభయంతో పిట్టల్లా చెల్లాచెదురయ్యారు.

"నేనెక్కడ్నుంచో వూడిపడ్లేదు. ఇక్కడే వున్నాను.

ఇప్పటిదాకా ఆ బిచ్చకత్తెల మధ్య దుప్పటి కప్పుకొని పడుకోలేక చచ్చాను" అంది నవ్వుతూ మాయా.

"మాయా! యూ ఆర్ వండర్‌ఫుల్ షూటర్! ఫైరింగ్ నీ దగ్గర నేర్చుకోవాలి" అన్నాను మెచ్చుకోలుగా.

"ఉగ్రసేన్స్ ట్రైనింగ్" అందామె నవ్వి.

అకస్మాత్తుగా ఆమె కంఠం కరుగ్గా మారింది. "ఫ్లాష్! చంఘీజ్ ఖాన్‌నీ, అతని గుండాలను ఇక్కడే కాల్చిచంపి మన అడ్డు తొలగించుకుందాం. ఒక్కొక్కడికి ఒక్కొక్క బుల్లెట్ చాలు. వాట్డు యూ సే?"

ఆమె కంఠంలో మార్పును గ్రహించి ప్రాణభయంతో చిందులేశాడు చంఘీజ్ ఖాన్ "నో, డోంట్ కిల్ మీ... ఫ్లాష్! ఆమెను ఆపు చెయ్యి."

అప్పుడే చచ్చిపోయినట్లు వూహించుకుంటున్న ఖాన్ ముఖంలో ఆందోళనని గుర్తించి నవ్వుకొన్నాను.

"ఖాన్! నిద్రపోతున్న మనిషినీ - నిరాయుధుడైన వ్యక్తినీ నేనెప్పుడూ చంపలేదు. ఈసారికి నువ్వు బతికి పోతున్నావ్. అలాగన్నానని పిచ్చివేషాలు వేయడానికి ప్రయత్నించక. జీవితాంతం నడవలేవు."

మరో పది నిముషాల్లో — వంతెన ప్రక్కగావున్న ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంటు స్టోర్‌రూమ్‌లో నలుగుర్నీ నైలాన్ తాడుతో బంధించి పడేశాం.

బయట గెడపెట్టి నిట్టూర్పు విడిచాను.

బాగా అలసిపోయాం ఇద్దరం.

నిద్రలేమిచేత నా కళ్ళు మండుతున్నాయి.

అయినా ఆలస్యం చేయడానికి వీల్లేదు.

శరీరంమీద దేశ రక్షణకు సంబంధించిన అతి ముఖ్య పత్రాలు వున్నవాడెవడూ ఆలస్యం చేయలేడు.

నేనిక భారతదేశం వెళ్ళాలి.

మాయా జీపుని డ్రైవ్ చేస్తోంది.

ఆమె చేతిలో జీపు 'కంగారూ' జంతువులా పరిగెడుతోంది.

"ఫ్లాష్!" పిల్చిందామె

"ఎస్ టైగర్ హాపీ వుమన్!" అన్నాను జేబులోంచి సిగరెట్ పాకెట్ అగ్గిపెట్టె తీస్తూ.

"చంఘీజ్ ఖాన్‌ని నువ్వు కాల్చి వుండవల్సింది."

సిగరెట్ ముట్టించి, పొగ వదుల్తూ ఆమెకేసి చూసి నవ్వాను. "సిల్లీ గర్ల్! చంఘీజ్ ఖాన్‌ని చంపినంత మాత్రాన నేను ఇండియా వెళ్ళడం సులభతరం అయిపోదు. ఎందుకంటే పకిస్తాన్ గూఢచారి శాఖ అంటే ఒకే వ్యక్తికాదు కాబట్టి. చంఘీజ్ ఖాన్ పోతే మరో వందమంది ఆగాఖాన్‌లు సంతకాలు చేసి డ్యూటీలో కొస్తారు. ఫ్లాష్‌గాడుపోతే మరో వందమంది టార్చిలైట్లు, గాళ్ళు స్విచ్‌లు ఆన్ చేసి ఇండియానుండి బయలుదేర్తారు."

నవ్వుతూ నావేపు చూసింది మాయా.

"ఇండియా వెళ్ళేది నువ్వొకడివే కాదు మిస్టర్. నేను కూడ."

"నీ ఖర్మ! చేరుకోలేని ప్రదేశాన్కి ఎంతమంది బయలుదేరితే నేం?"

గలగలా నవ్వింది మాయా.

"మాయా! మనం విమానంలోగాని, షిప్‌లోకాని యిండియా వెళ్ళే అవకాశంలేదు. ఉగ్రసేన్ చేతిలో ఆ కాగితాలు పడ్డదగ్గర్నుంచీ ఆ రెండుమార్గాలు ప్రత్యేకమైన పర్యవేక్షణలో వుండివుంటాయి. పోతే మనకు ఒక టేదారి. సరిహద్దులదాకా ఎలాగో వెళ్ళి, తెలివిగా జమ్ము-కాశ్మీర్‌లో ప్రవేశించాలి."

మాయ కంగారుగా చూసింది. "ఈజ్ ఇట్ పాసిబుల్?"

"షుడ్ బి పాసిబుల్. పకిస్తాన్ నుండి అప్పుడప్పుడు సివిలియన్స్ కూడా కాశ్మీర్‌లోకి రహస్యంగా ప్రవేశించేవారు. అది పరిశోధించడానికి వెళ్ళినప్పుడు ఆ ఏరియా గురించి బాగా తెలుసుకున్నాను" అంటూ ఆగి చటుక్కున ఏదో జ్ఞాపకంవచ్చి అడిగాను. "మాయా! రుహోనది గురించి నీకేం తెల్సు?"

"రూహోనది మియాన్ వాలీ అనే ప్రాంతంవద్ద అంతమౌతుంది. కాని అక్కడ్నుంచి ఓపాయ జీలం నదిలో కలుస్తుంది. జీలం రావల్పిండి పట్టణంలో ప్రవహిస్తోంది"

"ఇక చెప్పకు! రావిల్పిండి బోర్డర్స్ దాటగలిగితే జమ్మూ-కాశ్మీర్ కాపిటల్ శ్రీనగర్ చేరుకుంటాం. సాధారణమైన మెషిన్‌బోటులో ప్రయాణిస్తే రావల్పిండి చేరడానికి ఎన్నిరోజులు పట్టవచ్చు?"

"పగలూ, రాత్రీ ప్రయాణం చేస్తే మూడురోజుల్లో చేరుకుంటాం - మధ్యలో శత్రువులు కాల్చేయకపోతే."

నవ్వాను. "నో అదర్ ఛాయిస్. ఇక ఇప్పుడు అర్జంటుగా మనకు కావాల్సినవి—ఓ పకిస్తాను మాపు, కండెన్స్‌డ్ మిల్కు, రొట్టెలు, బిస్కట్లు, విస్కీ, సిగరెట్లు యితర ఆహార పదార్థాలు, ఒక బోటు."

"చివరిది తప్ప మిగతావన్నీ దారిలో నే దొరుకుతాయి రౌండ్ ది క్లాక్ షాపుల్లో. కాని బోటు ఎలా?"

నవ్వి చెప్పాను.

"దొంగిలిస్తాం."

8

దొంగిలించిన బోటులో అప్పటికే దాదాపు ఏనిమిది గంటలు ప్రయాణించి నాలుగైదు వూళ్ళు దాటాం.

మధ్యాహ్నం పన్నెండు గంటలయింది.

రెండురోజుల ప్రయాణానికి సరిపడే డీశెల్ ఆయిల్ స్టాకు వుంది. నిశ్చలమైన రూహో నదిలో నీటిని ఛేదిస్తూ షార్క్ చేపలా ముందుకు దూసుకుపోతోంది బోటు.

గతరాత్రి నిద్రలేకపోడంవల్లా, నిర్విరామంగా ఎనిమిది గంటలపాటు బోటు డ్రైవ్ చేయడంవల్ల — నా ఒళ్ళు హూనమయిపోయింది.

కొద్ది గంటల నిద్రపోకపోతే ఇక మర్నాడు పనిచేయ లేనని అర్థమైపోయింది.

మధ్యాహ్నంపూటా, మూడోజాము నిద్రలో మునిగి పోయిన మాయాను, కేబిన్ నుండి పెద్ద కేకలు వేసి నిద్ర లేపాను.

ఆమె లంచ్ పూర్తయిన తర్వాత, డ్రైవింగ్ లో కొన్ని సూచనలిచ్చి చక్రాన్ని తిప్పే బాధ్యత పూర్తిగా ఆమెకి అప్పగించాను. రేషన్ బాగ్ లోంచి ఓ అరడజను మటన్ శాండ్ విచెస్ లాగించి, పీకలదాకా మందు బిగించి, డెక్ మీద నడుంవాల్చి కుంభకర్ణుడిలా కాళ్ళు జాపుతుండగా నిద్రాదేవి తటాలున కౌగలించుకొంది. అలా ఎంతసేపు నిద్రపోయానో నాకే తెలియదు.

ఎవరో తట్టి లేపుతున్నట్లయి విసుగ్గా మూల్గుతూ ప్రక్కకు దొర్లాను.

"ఫ్లాష్! పైకిలే!" నన్ను వూపేస్తున్నది మాయా అని గ్రహించాను.

చలిగాలి అదరగొడుతోంది.

పడుకునే కళ్ళు సగం తెరిచి వాచీకేసి చూశాను. అంతా చీకటి. రేడియండయల్ ఎనిమిదోగంట సూచి స్తోంది.

"...ఫర్ గాడ్ సేక్!" చిరాగ్గా గొణిగాను కాళ్ళు ముడిచి పెట్టుకుని కళ్ళు మూసుకుంటూ "మరో గంట సేపు నన్ను వదిలెయ్ టిల్లీ. ఒళ్ళు హూనమై..."

నా చెంప ఛెళ్ళుమంది.

అంతే! అదిరిపడ్డాను, మౌనంగా మాయ చూపిస్తున్న వేపు చూసి.

ఫర్లాంగు దూరంలో ఓ పెద్ద లాంచి నురకలు పరుగులతో మావైపే వస్తోంది...

లాంచి పైభాగంలో రెండు ఫ్లడ్ లైట్లు బిగించబడ్డాయ్.

డెక్ మీద లైట్ల ప్రక్కగా చంఘీజ్ ఖాన్, మరి కొందరి పోలీసు ఆకారాలు అస్పష్టంగా కనబడ్డాయ్.

కొద్ది క్షణాల్లో ఆ లైటింగ్ మా బోట్ మీద పడబోతోంది.

"మాయా! మన బోట్ లైట్లు ఆర్పేయ్! డైరక్షన్ మార్చి స్పీడ్ పెంచు. యు అండర్ స్టాండ్?"

"బట్... షామ్! చీకట్లో లైట్లు లేకుండా..."

"డామిట్! దేన్నీ గుద్దినా పర్వాలేదు. నేను చెప్పింది చెయ్యి" మాయ కాబిన్ లోకి పరిగెడుతుండగా మెషిన్ గన్ ఫైరింగ్ వినబడింది.

జిజ్ జ్...జ్...జ్ ..జ్...జ్...జ్ జ్...

దభాలున బోర్లాపడి మోచేతులతో తల కప్పుకున్నాను.

జ్...జ్...జ్...జ్...

బులెట్లు నా తలమీంచి పరిగెడుతున్నాయి.

భళ్ళున కాబిన్ అద్దం పగిలింది.

తూటాలు ఇనపవస్తువులకి తగిలి కయ్...కయ్...మన్న శబ్దం చేస్తున్నాయ్.

మరికొన్ని గుళ్ళు "స్సక్" ... మన్న ధ్వనితోబాటు చెక్కలలో దిగబడ్తున్నాయి.

చటుక్కున బోటు లైట్లు ఆరిపోడం, రయ్యిన వేగం పుంజుకుంటూ దిశ మారటం గమనించి విశ్రాంతిగా వూపిరి వదిలాను.

ఇప్పుడు మా బోటు ఫ్లష్ లైట్స్ పరిధికి దూరంగా ప్రయాణిస్తోంది. కాని బోటు ఇంజన్ "శబ్దం" చేసినంత వరకూ ప్రమాదం తప్పనట్లే.

ఇంజన్ ఆపేస్తే సెర్చిలైట్ల వెల్తురులో పడి - దిక్కు లేని చావు చావాలి.

మెషిన్ గన్ మోతమళ్ళీ గుడ్డిగా మ్రోగసాగింది.

బుల్లెట్స్ దూరంగా నీళ్ళలో పడుతున్నాయి.

"ప్రక్కకు తప్పకో మాయా! తలదించి కూచో!" ఆమెకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి బోటును గుడ్డిగా ముందుకు పరిగెట్టించసాగాను.

"మాయా! మనం ఏ ప్రాంతంలో వున్నామో తెల్సా?"

"తెలీదు. చీకట్లో చెప్పలేను."

"పోనీ ఎటువైపు ఒడ్డుదగ్గరో చెప్పగలవా?"

"కుడివైపు"

బోటును కుడివైపు మళ్ళించాను.

గుడ్డెద్దు చేలో పడినట్టుగా, కటిక చీకట్లో బోటు రూపోనదికి అడ్డంగా పరిగెడ్తోంది.

"మాయా! మనం తిన్నగా తీరాన్ని గుద్దుకోబో తున్నాం. అందుకు రెడీగా వుండు. లేషన్ బాగ్ తీసు కోడం మర్చిపోకు"

మాయ లేషన్ బాగ్ లోపలికి తీసుకువచ్చి కాబిన్‌లో కూర్చుంది.

శత్రువుల లాంచీ కనుచూపు మేరలో కనబడుతోంది.

మరో నలభై సెకన్లలో మా బోటు బలంగా యిసుక తీరాన్ని గుద్దింది.

ఇద్దరం బయటకి దూకి - పరిగుత్తసాగాం.

9

మేం ఒక పల్లెటూళ్ళో ప్రవేశించినట్లు గ్రహించాను. మాయా, నేను చీకట్లో ముందుకు నడుస్తున్నాం.

ఒడ్డున వున్న బోటునుబట్టి చంఘీజ్ ఖాన్ మేమీ పల్లెటూళ్ళో ప్రవేశించినట్టు తెల్సుకొని వేట ప్రారంభిస్తాడు.

ఏది ఏమైనా...చీకట్లో ఏ దిక్కులో ప్రయాణించాలో తెలియడం కష్టం. ఈ రాత్రికి ఏదో సురక్షిత ప్రదేశంలో గడిపి-ఉదయాన్నే దారి వెదుక్కోడం మంచిదనిపించింది.

కొంతదూరం నడిచేటప్పటికి ఎదురుగా ఓ విశాలమైన పెద్ద కూరగాయల తోట కనబడింది.

చుట్టూ వెదురుకంచె.

చెక్కల గేటు మూయబడి వుంది.

తోట మధ్యగా ఓ పాతబడిన మేడ వుంది.

"మాయా! ఈ రాత్రికి ఇక్కడ విశ్రాంతి తీసుకుందాం" అన్నాను మేడప్రక్కగా వున్న పెద్ద గడ్డివామువేపు చేత్తో చూపిస్తూ.

తల వూపింది మాయా.

ఇద్దరం చెక్కగేటుమీంచి అవతలకి దూకి పరిగెట్టసాగాం. గడ్డివామును చేరుకోబోతుండగా వినిపించింది భయంకరంగా శబ్దం...

"భౌ...భౌ"...అంటూ.

"ష్లాష్! తోటలో కుక్క వుంది. పారిపోదాం" అంది భయంగా మాయ నా చేతిని పట్టుకొని ఆపేస్తూ.

"డోంట్ వర్రీ! కుక్కల సైకాలజీ నాకు తెలుసు. అది మనల్నేమీ చేయదు" అన్నాను మాయను ముందుకు లాగుతూ.

"భౌ భౌ..." కుక్క మొరుగు దగ్గరైంది.

ఇద్దరం గడ్డివాము వెనక దాక్కున్నాం.

తెల్లటి బొచ్చుకుక్క మొరుగుతూ మా వేపు వచ్చేసింది.

మాయ ప్రాణాలు బిగపట్టుకొని దానివేపు చూస్తోంది.

"మాట్లాడక" అన్నాను రహస్యంగా.

ఇద్దరం రాతి విగ్రహాల్లా కూర్చుండిపోయాం.

కుక్క ఆరడుగుల దూరంలో నిలబడి మొరగసాగింది.

విచిత్రంగా నోటితో ఈల వేసాను.

అంతే! కుక్క-మొరగడం ఆపి చెవులు రిక్కించింది.

మళ్ళీ నోటితో ఈల వేశాను, చేత్తో సైగ చేస్తూ.

కుక్క తోకాడిస్తూ నావైపు వచ్చింది.

దాని మెడ నిమురుతూ నా దగ్గరున్న బాగ్ లోంచి రెండు బిస్కట్లు తీసి దాని నోటికందించాను.

మేడలో తటాలున లైట్లు వెలిగాయి. ఓరగా అటు వేపు చూసాను.

ఓ ముసలి వ్యక్తి క్రింద గుమ్మంలోంచి ఆవరణలోకి వస్తున్నాడు.

"ఒంటరిగా తోటలోకి వెళ్ళకు నాన్నా! రేడియోలో చెప్పిన ఆ పారిపోయిన ఖైదీలు దాక్కున్నారేమో?" అంది ఓ పదహారేళ్ళ అమ్మాయి భయంగా-మేడమీంచి క్రిందికి చూస్తూ.

ఉలిక్కిపడ్డాను.

పాప గురించిన వివరాలు రేడియోలో ప్రసారం చేయబడ్డాయన్న మాట!!

"మరేం పర్వాలేదమ్మా సబియా! రేష్మి తెగ అరుస్తుంటే ఏమిటో చూద్దామని వచ్చాను. ఏ పిల్లినో చూసి అరిచివుంటుంది. నువ్వు పడుకోమ్మా! దాన్ని కట్టేసి వస్తాను" అంటూ ముందుకు నడుస్తూ "రేష్మీ!... రేష్మీ" అంటూ పిలవసాగాడు.

యజమాని పిలుపువిని వెనక్కి తిరిగింది రేష్మి.

దాని బొచ్చునిమిరి ముందుకు తోసాను.

రేష్మి తోకాడించుకుంటూ యజమాని వేపు పరిగెట్టింది. మరో రెండు నిమిషాలాగి, యిద్దరం ఎత్తయిన గడ్డివాము ఎక్కాం.

ఫోంబెడ్ మీద పడుకున్నట్లుగా హాయిగా నిద్ర పట్టింది.

10

"ప్రకాష్!" నా భుజాల్ని గట్టిగా కుదుపుతూ - మాయ గొంతు సన్నగా వినబడింది. బద్ధకంగా కళ్ళు తెరిచాను.

గడ్డివాము మీద పడుకొన్నట్లు గ్రహించి ఒక్క క్షణం ఆశ్చర్యపోయాను.

గతరాత్రి సంఘటనలు ఒక్కొక్కటి సినిమా రీల్లా నా కళ్ళముందు కదిలాయి.

అప్పుడే తెల తెలవారుతోంది.

చుట్టూ మంచు క్రమ్ముకొంది.

ఎక్కడో కోళ్ళు కూస్తున్నాయి.

వాచీ చూసుకున్నాను. ఐదూముప్పయి అయింది.

నా ప్రక్కనే వత్తిగిలి పడుకున్న మాయ నా చెవిలో రహస్యంగా చెప్పసాగింది.

“ఫ్లాష్! కంటక్రితం ఓ ట్రక్కు వచ్చి ఇక్కడ ఆగింది. ట్రక్కులో కాబేజీలు లోడ్ చేశారు. ఇంటియజమానీ, ట్రక్కు డ్రయివరూ మాట్లాడుకుంటుండగా విన్నాను. ట్రక్కు కొంచెం సేపట్లో బయలదేరి ఘజియాబాద్ అనే టౌనుకు మధ్యాహ్నం మూడుగంటలకు చేర్తుంది, సరుకు అక్కడి మార్కెట్లో విక్రయించడానికి. డ్రయివర్ కాఫీ టిఫిన్ లకోసం మేడలోకి వెళ్ళాడు. మనమందులో దాక్కుంటే?”

“ఘ...జి...యా...బా...ద్!” అన్నాను యేదో జ్ఞాపకం తెచ్చుకుంటూ.

“ఆ పేరుని మాప్ లో చూసావ్. బోట్ ని వేగంగా నడపడంవల్ల మనం అనుకున్నదానికంటే చాలాదూరం కవర్ చేశాం. ఘజియాబాద్ రావల్పిండికి రెండువందల మైళ్ళ యివతల వున్నది. ఆలశ్యంచేస్తే డ్రయివర్ వచ్చేస్తాడు” అంది కంగారుగా.

“ఆల్ రైట్!” అన్నాను పైకిలేస్తూ.

ఇద్దరం మేడవైపొకసారి చూసి, ఎవరూ రావటం లేదని నిర్ధారించుకున్నాక, జర్రున గడ్డివాముమీంచి క్రిందికి జారాం. వంగి పరిగెడుతూ ట్రక్కు తొట్టిలోకి యెక్కాం. కాబేజీలు అటూయిటు తొలగించి మధ్యగా కూర్చున్నాం. కాబేజీలు తొట్టి అంచుదాకా లేకపోడం వల్ల తలకొంచెం ఎత్తినా బయటవాళ్ళకి కనబడే అవకాశం లేదు.

మరో రెండు నిమిషాల్లో డ్రయివరూ, యింటి యజమాని ఉర్దూలో సంభాషించుకుంటూ ట్రక్కువైపుగా

వస్తున్న అలికిడి అయింది. ఊపిరి బంధించి మాయా, నేను ఒకర్నొకరు పట్టుకొని యిబ్బందిగా కూర్చుని వున్నాం.

“ఆదాల్ అర్జ్ హై ఖాసింసాబ్! రేపువచ్చి మీకు డబ్బు అందచేస్తాను” అన్న డ్రయివర్ మాటలు వినబడ్డాయి.

తర్వాత కాబిన్ డోర్ తీసిన చప్పుడు.

ఇంజను స్టార్టయింది.

ట్రక్కు రోడ్డెక్కాక మాయా నేనూ తలలు పైకెత్తి విశ్రాంతిగా గాలి పీల్చసాగాం.

11

మధ్యాహ్నం ఎండ చుర్రుమనిపిస్తోంది.

తెల్లవారుఝామునుంచి, ఆ ‘డకోటా’ ట్రక్కులో, ఎత్తిపడేసే కుదుపులతో పకిస్తాన్ ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌ని తిట్టుకుంటూ అప్పటిదాకా ఎలా ప్రయాణము చేసామో దేవుడికే ఎరుక.

కూర్చోడానికి వీలులేదు.

విపరీతమైన కుదుపులు.

పైన నిప్పులు చెరిగే ఎండ.

ఆహారపదార్థాలు పాడైపోయి, ఆకలికి తాళలేక ఆ పచ్చి కాబేజీలు నమిలేశాం.

గంట రెండయ్యేసరికి పీనుగుల్లా తయారయ్యాం.

దూరంగా ఘజియాబాద్ టౌన్ వస్తున్నట్లు సూచనలు కనబడగానే ప్రాణం లేచొచ్చింది.

తల పైకెత్తి పరిసరాలు పరికించాను.

అటుయిటూ పచ్చని పొలాలు. “మాయా! టౌన్‌లోకి వెళ్ళడం ప్రమాదం. ఇక్కడ దూకేద్దాం. చీకటి

పడేదాకా వుండి అప్పుడు రావల్సిందికి వెళ్ళే ప్రయత్నం చేద్దాం'' అన్నాను.

నీరసంగా తలవూపింది మాయా.

వాడినగులాబీలావున్న ఆమెనుచూస్తే జాలి వేసింది. ''మాయా!'' ఆమె చేతిని ఆప్యాయంగా తీసుకొంటూ అన్నాను, ''క్షణక్షణం గండాల్ని యెదుర్కొంటూ నాతో ఇండియా వస్తానని వుత్సాహపడ్డావ్. ఇప్పుడు అనుభవిస్తున్నావ్.'' నా కంఠంలో చిరుకోపం ధ్వనించింది.

రంగు వెలిసిన చీరలా నవ్విందామె. ''ఇప్పటి ప్రమాదాలు భవిష్యత్తులోమధుర జ్ఞాపకాలుగానిల్చిపోతాయ్''

''మధుర స్మృతులమాట దేవుడెరుగు. ట్రక్కులోంచి దూకేటప్పుడు కాళ్ళు విరక్కుండా జాగ్రత్తపడు. దేకకుంటూ యిండియా వెళ్ళలేం.''

పకపక నవ్వసాగింది మాయా దేక్కుంటూ ఇండియా వెళ్ళే సన్నివేశాన్ని వూహించుకొని.

''తర్వాత తీరిగ్గా నవ్వుకొందాం హనీ! ముందు నీ మోకాళ్ళకి నేను అడ్వాన్సు వైద్యం చేయాలి__'' అన్నాను.

''అడ్వాన్సు వైద్యమా?'' అంది ఆశ్చర్యంగాచూస్తూ మాయా.

తలవూపి బాగ్ లోంచి టవల్ తీసి రెండుగాచింపాను. ఇద్దరం లేచి కాబేజీలమీద కూర్చున్నాం.

ఆమె మోకాళ్ళక్రింద పిక్కలను గుడ్డతో బలంగా బిగించి జేందేజివేశాను. ''దూకేటప్పుడు కాళ్ళు బెణకకుండా'' అన్నాను నవ్వుతూ.

''మరి నీకో?'' అంది మాయా నోరు సున్నలా పెట్టి.

"అక్కరలేదు. అలవాటే! అమ్మాయిలకోసం గోడలు దూకే వాడిని" అన్నాను నవ్వుతూ.

"డెవిల్ !" తిట్టిందామె.

"గెట్ రెడీ!" అన్నాను పైకిలేచి నిలబడుతూ.

ట్రక్కుతొట్టి అంచుమీదుగా వంగి, బాగ్ రోడ్ వారకు విసిరేశాను. "నెక్స్ట్ యు!" అన్నాను మాయను తొట్టి వెనకభాగానికి నడిపిస్తూ. "మాయా! తొట్టిని పట్టుకొని ముందుకాసేపు వేలాడు. తర్వాత నీ చేతుల్ని పట్టుకొని జాగ్రత్తగా దింపుతాను. ఓ.కే."

తల వూపిందామె.

మాయా మరుక్షణం ట్రక్కు అంచుని పట్టుకొని అవతలివేపు వేలబడింది.

ఆమెకాళ్ళు రోడ్డుకు అడుగుదూరంలో వున్నాయి.

"నా!" అంటూ ఆమె భుజాల్ని ఒక్కసారిగా పైకి యెత్తి వదిలాను.

మాయ కొంచెం ముందుకుతూలి _ రోడ్డుమీద నిలదొక్కుకుంది. నేను ఆమె వెనుకే ట్రక్కును పట్టుకొని పాదం ముందుభాగం రోడ్డుమీద ఆనేటట్లుగా దూకేను.

ట్రక్కు యిదేమీ తనకు తెలియదన్నట్లు అమాయకురాలిలా ముందుకు సాగిపోయింది.

ఇద్దరం పొలాల్లోకి నడిచాం.

ఓ చెరువును చూసి ఆగిపోయాం.

ఇద్దరం అందులోకి దూకాం.

స్నానం చేసినతర్వాత శరీరంలోకి కొత్తబలం వచ్చింది.

దుస్తులు మార్చుకొని సిగరెట్లు ముట్టించి, వాచీ కేసి చూస్తూ కూర్చున్నాం.

12

‘‘ష్లావ్! ఆ బస్సు రావల్పిండి వెళ్తుంది!’’ అంటిమాయ వుత్సాహంగా, అప్పుడే ఆగిన ఓబస్సువేపు చూపిస్తూ.

ఘజియాబాద్‌లో ఓ చిన్న కాంటీన్‌లో టిఫిన్, కాఫీలు సేవించి చీకట్లో నిల్చున్నాం.

నాలుగయిదు బస్సులు మిస్సయిన తర్వాత మాకా్క బస్సు దొరికింది. రావల్పిండి వెళ్ళే నాన్‌స్టాప్ ఎక్స్‌ప్రెస్ అది.

‘‘లెట్స్‌గో!’’ అన్నాను బాగ్ భుజానిక్కి తగిలించుకుంటూ. అప్పటికి రాత్రి తొమ్మిది గంటలైంది. బస్సులో ప్రయాణీకులు పది పన్నెండుగురుకన్నా ఎక్కువలేరు. అందరికీ దూరంగా ఖాళీగావున్న వరసలమధ్య కుడివేపు డబుల్ సీట్‌లో కూర్చున్నాం.

నేను తలవంచి మౌనం వహించాను.

మాయా టిక్కెట్లు కొంది.

ఎక్స్‌ప్రెస్ బస్ వేగంగా కదిలింది.

లాంగ్ జర్నీ గావడంవల్ల లైట్లు ఆర్పేశాడు కండక్టర్.

శుభ్రంగా స్నానం చేయడంవల్ల, కడుపునిండా ఆహారం పడ్డంవల్లా కాస్సేపట్లో మాయా, నేను ఒకరినొకరు ఆనుకొని కునికిపాట్లు పడసాగాం.

మెల్లిగా నిద్రలోకి జారిపోయాం—

బస్సు సడన్ బ్రేకుతో కీచుమంటూ ఆగడంతో వులిక్కిపడి లేచాను.

నాన్‌స్టాప్ బస్సు మధ్యలో ఎందుకు ఆగింది.

అప్పుడే రావల్పిండి వచ్చేసామా?

వాచీ చూసుకున్నాను. పన్నెండు గంటలయింది.

"ష్లాష్! పోలీస్!" అంది మాయ నెమ్మదిగా వణుకుతున్న కంఠంతో.

బస్సు హెడ్ లైట్ల వెలుగుల్లో రోడ్డుకు వారగా మోటర్ సైకిళ్ళు ఆపి దిగుతున్న యిద్దరు పోలీస్ యిన్ స్పెక్టర్లను చూసి అదిరిపడ్డాను.

వారిద్దరి చేతుల్లో ఆయుధాలు చూడగానే నా వెన్నులోంచి చలి పుట్టుకొచ్చింది.

ఇన్ స్పెక్టర్లిద్దరూ చేతిలోని మెషిన్ గన్ లు వూపుతుంటూ బస్ వేపు నడచి వస్తున్నారు!

"మాయా! భయపడి లాభంలేదు. గెట్ రెడీ ఫర్ ఎటాక్. వాళ్ళదృష్టి నామీద వున్నప్పుడు సైగ చేస్తాను. వెంటనే విజృంభించాలి నువ్వు." రహస్యంగా చెప్పానామెతో, నా పిస్తోలు ఆమెచీర బొడ్లో దోపుతూ.

తలుపుతీసాడు ఓ ఇన్ స్పెక్టర్.

"కండక్టర్! లైట్లు వెయ్యి!" అన్నాడతను పెద్ద కంఠంతో.

"సార్! ఇప్పటికే బస్ లేట్ లో నడుస్తోంది. మధ్యలో ట్రబుల్ యిస్తే ఎలాసార్?" అన్నాడు కండక్టర్ మా వెనుకనించి.

"లైట్లు వెయ్యరా బద్మాష్! లేకపోతే బుర్ర పేలిపోతుంది" అర్చాడు ఇన్ స్పెక్టర్.

కండక్టర్ లైట్లు వేశాడు.

ఇన్ స్పెక్టర్ తల లోపలపెట్టి గుడ్లగూబలా అటూ యిటూ చూశాడు. మరోక్షణం...

"మీరిద్దరూ యిలారండి" అన్నాడతను నావైపు చూస్తూ. నాగుండె ఒక్కక్షణం కొట్టుకోవడం మానేసింది.

"నిన్నే మిస్టర్!" అరిచాడతను.

"నేనా?" అన్నాను కంగారు కప్పిపుచ్చుకుంటూ.

'మీ యిద్దరూ - జల్దీ బాహర్ నికాల్!"

మాయా బాగ్ అందుకొని పైకిలేచింది.

ఇద్దరం బస్సుదిగాం.

"సార్! మాకు లేటయిపోయింది సార్!" అన్నాడు కండక్టర్.

"మీరు వెళ్ళిపోవచ్చు" అన్నాడు యిన్స్పెక్టర్.

బస్సు వేగంగా దూసుకుంటూ వెళ్ళిపోయింది.

"లుక్ ఇన్స్పెక్టర్! విదేశీ ప్రయాణీకుల్ని యీ విధంగా అవమానించడం మీరుచేసిన పెద్ద పొరపాటు. దీనికి జవాబు యిండియన్ కాన్సులేట్ కి మీరు చెప్పాకో వాల్సి వుంటుంది" అన్నాను తీవ్రంగా.

"సారీ మిస్టర్! మాడ్యూటీ మేము చేయాలి. మీ పాస్ పోర్టు చూపించండి!" అన్నాడతను మెషిన్ గన్ భుజానికి తగిలించుకొని చేయిజాపుతూ.

రెండో ఇన్స్పెక్టర్ చేతిలో మెషిన్ గన్ నా వేపు స్టెడీగా గురిపెట్టబడివుంది.

పాంటు పాకెట్ లోంచి పాస్ పోర్ట్ పుస్తకంతీసి యిన్స్పెక్టర్ చేతికి యిచ్చాను.

అతను పేజీ త్రిప్పాడు.

ఇద్దరి దృష్టి పేజీలో వివరాలపై కేంద్రీకృతమైంది. సన్నగా గొణుగుతూ చేయిపైకెత్తి తలగోక్కు .. అంతే! మాయాకాలు మెరుపులా పైకిలేచి రెండో ఇన్స్పెక్టర్ మెషిన్ గన్ని ఎగరగొట్టడం, నా నోటివెంట కరాటే గర్జన వెలువడుతుండగా నా అరచేయి పిడుగులా మొదటి ఇన్స్పెక్టర్ మెడను తాకడం, అతను స్పృహ తప్పి

బరువుగా జారిపోవడం, అతని భుజానవున్న మెషిన్ గన్ నా చేతిలోకి రావటం అన్నీ కన్నుమూసి తెరిచేలోగా చకచక జరిగిపోయాయి.

"బీ కేర్‌ఫుల్ ఇన్‌స్పెక్టర్! కాలు కదిల్తే మెదడు పగుల్తుంది" అంది మాయా రెండో ఇన్‌స్పెక్టర్ తలకు సూటిగా పిస్తోలు గురిపెట్టి.

దూరంగా పడివున్న రెండో మెషిన్ గన్ కూడా కలెక్ట్ చేసుకొని వాడిదగ్గరకు వచ్చాను.

"ఇన్‌స్పెక్టర్ మీ ఫ్రెండ్‌కి పట్టిన గతి చూశావా?" అన్నాను నవ్వుతూ.

అతను నేలమీద స్పృహతప్పి కట్టెలా పడివున్న మిత్రుడికేసి వోసారి చూసి, తిరిగి నాకేసి చూస్తూ-"నీకు కరాటే వచ్చా" అన్నాడు భయంగా.

"అదొక్కటే కాదు. 'కుంగ్‌ఫూ' కూడా వచ్చు. అదేవిటో తెల్సా? రెండుచేతుల చూపుడువేళ్ళు సాచి ఎదుటివాడి కళ్ళు పొడిచెయ్యడం."

ఇన్‌స్పెక్టర్ ముఖం తెల్లగా పాలిపోయింది.

"నన్ను వదిలెయ్" అన్నాడతను బెదురుచూపుల్తో.

"అయితే వెనక్కి తిరుగు."

"ఏం చేస్తావ్?"

"వెనక్కి తిరగకపోతే కుంగ్‌ఫూ పద్ధతిలో కళ్ళు పొడిచేస్తాను."

ఇన్‌స్పెక్టర్ కంగారుగా వెనక్కి తిరిగాడు.

మెషిన్ గన్‌ని తిరగేసి పట్టుకొని బలంగా అతని తల వెనుక తాకించాను.

కిక్కురుమనకుండా కప్పలా కూలిపోయాడతను. ఇద్దరినీ రోడ్డు వారగానున్న పొదలలోకి లాగేశాను.

ఇద్దరూ మరో గంటదాకా కళ్ళు తెరవరు.

ఒక మెషిన్‌గన్‌కి ఎమ్యూనిషన్ క్లిప్ లాగేసి దూరంగా విసిరేశాను. ఖాళీ మెసిన్‌గన్ వారిద్దరిమధ్యా పారేసి, రెండో మెషిన్‌గన్ భుజానికి తగిలించుకున్నాను.

రోడ్డు వారగా ఆగివున్న మోటర్ సైకిళ్ళవైపు నడిచాను.

ఒక మోటర్ సైకిల్‌కి స్పార్కింగ్ ప్లగ్ లాగేసి దూరంగా విసిరేసి — రెండో మోటర్ సైకిల్ స్టార్ట్ చేశాను.

"కమాన్ డార్లింగ్."

మాయా నవ్వుతూ పరిగెట్టుకుంటూ వచ్చి వెనకాల ఎక్కింది.

బండి బాణంలా దూసుకుపోయింది.

13

మరో నాలుగు గంటల మోటర్ సైకిల్ ప్రయాణం — మమ్మల్ని రావల్పిండి పొలిమేరల్లోకి తీసుకువచ్చింది.

ఇక ఆ వాహనంపై ముందుకు వెళ్ళడం ప్రమాదమని గ్రహించాను. ఇప్పటికే సెర్చింగ్ ప్రారంభమై వుండాలి. మోటర్ సైకిల్ నంబర్ మమ్మల్ని సులువుగా పట్టిస్తుంది.

మోటర్ సైకిల్‌ని ఓ కాలువలో తోసేసి—నడక ప్రారంభించాం.

దూరంగా రావల్పిండి సిటీ భవనాలు కనబడుతున్నాయి.

రోడ్డుకటూ ఇటూ కొండలు, రాతి మైదానాలు విస్తరించి వున్నాయి.

వున్నట్టుండి ఆకాశంలో ఏదో చప్పుడైంది.

"ఫ్లాప్! లుక్ దేర్!" మాయ కేక పెట్టింది.

ఉలిక్కిపడి ఆమె చూపించిన దిక్కుగా ఆకాశంలోకి చూశాను. హోవర్ విమానం ఒకటి మా నెత్తిమీద ఎగురుతూ కనబడింది. సింగల్ ఇంజన్‌తో నడిచే డబుల్ సీటర్ విమానం అది. రన్ వే—అవుసరం లేకుండా సులభంగా ఖాళీ ప్రదేశాల్లో ఆపవచ్చు. ఆ విమానంలో పైలట్ కాకుండా - చంఘీజ్ ఖాన్ వుంటాడనడంలో నాకెలాంటి సందేహం లేదు.

సడన్ గా-హోవర్ ప్లేన్ వేగం తగ్గి క్రిందికి దిగసాగింది.

"క్విక్ మాయా! పరిగెట్టు!" అరిచాను మాయ చేతిని పట్టుకుని ముందుకు లంఘిస్తూ. "వాళ్లు మనల్ని ఈపాటికే గుర్తించి వుండాలి. మనం ఎక్కడైనా దాక్కోవాలి."

దట్టమైన పొదలకు దాదాపు పదిహేను అడుగుల దూరంలో వుండగా ఎందుకో అనుమానం వచ్చి పరిగెడుతూ పైకి చూశాను.

అంతే!!

నా గుండెలు అదిరిపోయాయి!!

విమానంలోంచి విసరబడ్డ బాంబు మా ముందు పడబోతోంది.

నేనాలశ్యం చేయలేదు.

మాయాను విసురుగా నేలమీదకి పడదోయడం, ఆమెను చేతులమధ్య బిగించి కళ్ళు మూసుకుని పిచ్చివేగంగా పొదల్లోకి దొర్లడం, మాకు పదడుగుల దూరంలో భూమిని దద్దరిల్లజేస్తూ, బాంబు భళ్ళున ప్రేలడం, విసురుగా మట్టి- రాళ్ళు పైకి ఎగరడం వరుసగా జరిగిపోయాయి. తలమీద చేతులు పెట్టుకొని మాయను కవర్ చేస్తూ పడుకున్న నేను కళ్ళు తెరిచి కాసేపు అలాగే

వుండిపోయాను. వీపునిండా మట్టి ... బాంబు పడిన ప్రదేశంలో బ్రహ్మాండమైన గొయ్యి ఏర్పడింది. దట్టమైన నల్లటి పొగ ఆ ప్రాంతాన్నంతటిని మేఘాల్లా కమ్మివేయ సాగింది.

హోవర్ ప్లేన్ నేలమీద ఆగిన శబ్దం...

"మాయా! గాయాలేం తగల్లేదుకదా?" అన్నాను ఆమెకు దూరంగా జరిగి ఊపిరి పీల్చుకునే అవకాశం యిస్తూ.

"సరైన సమయంలో నువ్వు మెరుపులా పనిచేయక పోతే మనం ఇద్దరం ఆ గోతిలో సమాధి అయ్యుండే వాళ్ళం. ఇట్ వుడ్ హావ్ బీన్ హారిబుల్-ఫ్లాష్!" అంది మాయా గాద్గదికంగా నా కల్లుకుపోతూ.

అప్పుడు తెల్సుకున్నాను ఆమె మోచేతులు దారుణంగా కొట్టుకుపోయినట్లు. "మాయా!" అన్నాను బాధగా.

"నీ చేతులుకూడా కొట్టుకుపోయాయి" అంది నవ్వుతూ.

"ఆల్ రైట్! ఇక మాట్లాడక! చంఘీజ్ ఖాన్ ఇటు వస్తున్నాడు."

రాతినేలమీద పైలట్, చంఘీజ్ ఖాన్ల బూట్ల చప్పుడు దగ్గరౌతున్న శబ్దం వినిపిస్తోంది.

పొదల్లోంచి కళ్ళు చిట్లించి చూడసాగాను.

గోతికి పదడుగుల దూరంలో వారిద్దరూ ఆగిపోయారు.

నల్లనిపొగలు యింకా పల్చగా వ్యాపించి వుండటం చేత వాళ్ళ కాళ్ళుమాత్రం కన్పిస్తున్నాయి.

"సులేమాన్! వాళ్లు నిజంగా చచ్చారా?" చంఘీజ్ కంఠం.

పకపకా నవ్వు వినబడింది. "నా కళ్ళతో నేను చూసాను బాస్! వాళ్లు తప్పించుకోడం అసంభవం. బాంబు పడుతుండగా యిద్దరూ నేలమీద పడ్డారు. కొద్ది క్షణాల్లో భళ్లున పేలింది బాంబు. తప్పించుకునే ఛాన్సు లేదు. ఆ గొయ్యి చూడండి. నుయ్యిలా వుందది. వాళ్ళు ఇద్దరూ ఇసుకలో కప్పబడి వుంటారు. అక్కడ ముక్క ముక్కలయిన బాగ్ చూడండి. ఆ బాగ్ ఫ్లాష్‌దే!"

"సులేమాన్, గాయాలతో వాళ్ళు తప్పించుకొనివుండ వచ్చు. ఎందుకయినా మంచిది. ఆ మూలవున్న పొదలు వెతుకుదాం. నీ పిస్తోలుతియ్." ఆర్డర్ చేశాడు చంఘీజ్ ఖాన్

ఊపిరి బిగబట్టాను!!

ఎడంచేత్తో మాయ నోటిని మూసాను.

బూట్లచప్పుడు దగ్గరవుతోంది.

తాపీగా పొదలమధ్యనుంచి మెషీన్‌గన్ మొనని బయటికి పెట్టాను.

అయిదడుగుల దూరంలో బూట్లచప్పుడు ఆగిపోయింది.

నాచేయి ట్రిగ్గర్ అపరేటర్‌ని బలంగా నొక్కింది.

అంతే!

గజ్...జ్...జ్...జ్...జ్...జ్...జ్...

పిచ్చాడిలా బారెల్ అటూయిటూతిప్పాను. ఫైరింగ్ శబ్దంతో ఆ ప్రదేశం మారుమ్రోగుతోంది. దశదిశలు దద్దరిల్లేలా...

కవ్వున ఆర్తనాదాలు!!

ఫైరింగ్ చప్పుడు ఆగిపోయింది.

మాయా, నేను బైటికి వచ్చాం.

చంఘీజ్ ఖాన్, సులేమాన్‌ల శరీరాలు విచిత్రమైన కోణాల్లో చెల్లా చెదురుగా పడివున్నాయి.

యిద్దరి శరీరాలు కన్నాలతో, జల్లెడలా కనబడింది.

“చంఘీజ్ ఖాన్! నిన్ను చంపగలిగిన అవకాశం ఒక సారి వచ్చికూడా ప్రాణాలతో వదిలాను. కాని నా శరీరాన్ని బాంబుతో వేయిముక్కలు చేయాలని చూశావ్. అయామ్ సారీ ఫ్రెండ్! ప్లేన్‌మీద బాంబు వేసినవాడు ఎవడూ బతికిలేడు” అన్నాను చంఘీజ్ ఖాన్ శవానికి నా సంజాయిషీ చెప్పుకుంటూ.

“గ్లాడ్! ఉగ్రసేన్ ఆత్మ శాంతించింది” ఉత్సాహంగా మాయా ముందుకు కదిలి, ఇద్దరి శవాల్ని గోతిలోకి తోసింది.

తర్వాత ప్లేన్‌వైపు వుత్సాహంగా పరిగెట్టాం ఇద్దరం. క్షణాల్లో పైలెట్ సీట్ అధిరోహించాను.

మాయ ప్రక్క సీట్లో కూర్చున్న తర్వాత కాబిన్ తలుపులు బిగించాను. మాయను సీట్ బెల్ట్స్ కట్టుకోమని చెప్పి, థ్రాటిల్స్ ఫార్వర్డ్ చేశాను.

ఇంజన్ పెద్దశబ్దంతో పనిచేయడం ప్రారంభించింది. బ్రేక్స్ రిలీజ్ చేసిన వెంటనే విమానం పరిగెట్టసాగింది.

నోస్‌వీల్ (స్టీరింగ్)ని ఎడంచేతో పట్టుకుని, కుడి చేతో కంట్రోల్ యోక్‌కి ఫార్వర్డ్ ప్రెషర్ అప్లయి చేశాను. వేగం కొంచెం పెరగసాగింది. రిట్రాక్టింగ్ గేర్‌ని పైకినొక్కి, ఇన్‌స్ట్రుమెంట్ పానెల్ మీది మధ్య భాగంలోని లివర్ని పైకి నొక్కాను.

అంతే!

విమానం ఏటవాలుగా ఆకాశంలోకి ఎగిరింది.

11

సాయంత్రం ఆరుగంటలవుతోంది...

జీలంనది మీదుగా ఆకాశంలో ఎగురుతున్నాం.

"మాయా! పకిస్తాన్ జమ్మూ-కాశ్మీర్ సరిహద్దుల్లో కైలాష్‌నాథ్ అనే మంచుపర్వతం వుంది. ఆ పర్వతం అవతలివైపు లాండ్ కాగలిగితే మనం ఇండియా చేరుకున్నట్లే!

ఇంకో అరగంట ప్రయాణించగలిగితే శ్రీనగర్ చేరవచ్చు. కాని రెండుప్రమాదాలు మనం ఎదుర్కోవాల్సి వుంది" ప్రశ్నార్థకంగా చూస్తున్న మాయకు వివరించసాగాను. "ఒకటి మన విమానంలో ఫ్యూయల్ మరో అరగంటలో అయిపోవచ్చు. కైలాష్‌నాథ్ పర్వతంచేరేలోగానే యింధనం అయిపోతే మనం పకిస్తాన్ సైనికులకు దొరికిపోతాం. రెండు— విమానాన్ని దొంగిలించి మనం బోర్డర్ దాటబోతున్నామని, ఆ విమానం కనబడితే కూలగొట్టమని ఈ పాటికే సరిహద్దుల్లో సైనికులకి ఆదేశాలిచ్చి వుండవచ్చు. అలాంటప్పుడు కైలాష్‌నాథ్ పర్వతమివతలివైపు మనవిమానం శత్రువుల కాల్పులను ఎదుర్కోవలసి వుంటుంది" అన్నాను యింజన్‌కి ప్రెషర్ అప్లయి చేస్తూ.

"ప్లాష్! మొదటి ప్రమాదం విషయంలో, మనం యిక్కడదిగి ఫ్యూయల్ నింపుకొని మళ్ళీ ప్రయాణిస్తే బావుంటుందేమో" అన్నది మాయా.

"టూ రిస్క్" తల అడ్డంగా ఊపాను. "మనదగ్గర మెషిన్‌గన్ వున్నది కాబట్టి మన ప్రాణాలకు హాని కలగక పోవచ్చు. కాని లాండ్ అయినప్పుడు ఏ-ట్రిగ్గర్ హాపీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ అయినా, విమానం ఫ్యూయల్

టాంకులోకి ఒక్క బుల్లెట్ ఫైర్ చేస్తే - యిక మనం ఇండియా వెళ్ళే అవకాశాలు మృగ్యమైపోతాయ్.”

మాయ యిక మాట్లాడలేదు.

విమానం వేగం హెచ్చించాను.

మరో ఇరవై నిముషాల్లో సరిహద్దుల దరిదాపుల్లోకి వచ్చేస్తాం...“బీ ఎలర్ట్ మాయా! మరో ఐదు నిమిషాల్లో కైలాష్‌నాథ్ పర్వతంమీద ఎగరబోతున్నాం” హెచ్చరించాను దూరంగా తెల్లగా మెరుస్తూ కనబడుతున్న పర్వతాన్ని అవలోకిస్తూ.

కొద్దిసేపట్లో విమానం – అడవులు, లోయలు, సెలయేళ్ళు అధిగమించి పర్వతంవైపు ఎగురసాగింది.

సరిగ్గా అప్పుడే...

లోయ ప్రాంతం అంతా నిద్రనుండి మేల్కొన్నట్లుగా ధన్...ధన్...ధన్...మంటూ హైపిచ్‌లో గ్రౌండ్ ఫైర్ ప్రారంభం అయింది.

నాగుండె ఎందుకో దడదడలాడింది.

“లిస్సెన్ మాయా! పకిస్తాన్ సైనికులు అలెర్ట్ అయ్యారు. తలవంచి కూర్చో! నేను ఏం చెప్తే అది నువ్వు వెంటనే చేయాలి” అన్నాను విమానాన్ని జిగ్‌జాగ్‌గా పోనిస్తూ.

టిస్యూ....టిస్యూ....టిస్యూ....

విమానాన్ని అటూయిటూ గుళ్లు గురితప్పుతూ ఎగురుతున్నాయి.

ఫ్లయింగ్ డైరెక్షన్సు చకచకా మారుస్తూ విమానాన్ని వేగంగా కైలాష్‌నాథ్ పర్వతంపైకి పోనిచ్చాను.

ఫ్యూయల్ గాజ్ చూసి అదిరిపడ్డాను.

ఇంధనాన్ని సూచించే, నీడిల్ జీరోని తాకపోతుంది.

ఒక్క నిముషం...

కేవలం ఒక్క ని....ము....షం....దాటితే__

అవతలి వైపుకు వెళ్ళిపోతాం.

ఫైరింగ్ శబ్దంతో లోయప్రాంతం అదిరిపోతోంది.

జ్...జ్...జ్...జ్...

యాంటీ ఎయిర్ క్రాఫ్ట్ గన్సు పొలికేకలు వినబడ్డాయి. రెండు షెల్సు దూసుకుంటూవచ్చి కాబిన్ అద్దాలకి తగలడంతో అవి భళ్లున విరిగి లోపలికిపడ్డాయి.

బయటనుంచి విసురుగా చల్లగాలి లోపలికి దూసుకు వచ్చి కాబినులో ప్రెజర్ ఎక్కువ కాసాగింది.

వణుకుతున్న చేతుల్తో బలంగా నోస్‌వీల్‌ని పట్టుకుని, నేర్పుగా విమానాన్ని ముందుకు పోనిస్తున్నాను.

ధన్...ధన్...ధన్ ... నిర్విరామంగా కాల్పులు కొనసాగుతున్నాయ్.

మరో షెల్ వచ్చి విమానం ప్యూయల్ టాంకును విచ్ఛిన్నం చేసిన శబ్దం అయింది.

అంతే! నాలో ఎక్కడలేని భయం ఆవహించింది.

ఆ శబ్దానికి విమానం ఒక్కసారి యెండుటాకులా వణికింది.

తోకవైపు నల్లని ఆయిల్ పొగలు దట్టంగా కమ్మేసాయి.

కంట్రోల్ తప్పి రబ్బరుబొమ్మలా ఊగసాగిందివిమానం.

క్రిందికి చూశాను.

నాలో ఆశ తళుక్కుమని మెరిసింది.

పర్వతాగ్రాన్ని దాటేశాం...

కంట్రోల్ పానెల్ మీద నా చేతులు చకచకా పని చేయసాగాయి.

"మాయా! రిమూవ్ సేఫ్టీ బెల్ట్స్" అరిచాను.

గాలి విపరీతంగా కాబిన్‌లోకి వస్తోంది.

మాయా బలంగా ఇద్దరి సేఫ్టీ బెల్ట్‌లు విప్పేసింది.

అప్పటికే ఆలస్యం అయింది.

ఇంధనం అందకపోడంతో ఇంజన్ పనిచేయడం లేదు. యంత్రాలు ఇక కంట్రోల్‌లో లేవు.

అంతే!

విమానం రెక్కలు విరిగిన పక్షిలా పర్వతపు పల్లాలలోకి కూలిపోసాగింది.

"మాయా! డోర్ తెర్చి దూకేయ్!" భయంగా అరిచాను ఆమెను ముందుకు తోస్తూ.

మాయ డోర్ బలంగా బైటికి తోసి x భాలున మంచు నేలమీదకి దూకేసింది.

ఆమె వెనకే నేనూ జంప్ చేసాను.

ఇద్దరం మంచులో దొర్లుకుంటూ వెళ్ళి కొంతసేపటికి ఆగిపోయాం.

విమానం గుడ్డిదానిలా క్రిందికి జారుతూ మంచు చరియల్లో గుద్దుకుని ముగ్గలు వేసుకుంటూ భళ్ళున పేలిపోయింది.

దట్టమైన పొగలు.

అరగంటలో ఆ ప్రాంతమంతా భారత సైనికులతో నిండిపోయింది.

15

ఢిల్లీ!...

మిలిటరీ ఇంటలిజెన్స్ ఆఫీసులో...

"గుడ్ బై సర్! ఇక నెలరోజుల వరకూ ఎవరికీ కనిపించను. మాయా శ్రేష్ఠ భారత పౌరసత్వం లభించే విషయంలో సహకరించింది."

"ష్యూర్!" కురుషీర్ ఆప్యాయంగా మరోసారి నన్ను కౌగలించుకున్నారు.

"ఫ్లాష్! శత్రువుల దురాక్రమణ పత్రాలని ప్రాణాలకి తెగించి మాతృదేశానికి అందించావ్. యు శేవ్ డు మదర్ ఇండియా ఫ్రం వార్! ఇకనుంచీ మన డిపార్ట్ మెంట్ లో ఉగ్రసేన స్థానాన్ని నీవే అలంకరిస్తావ్" అన్నారాయన చెమర్చిన కళ్ళతో.

"థాంక్యూసర్! నెల రోజులదాకా నన్ను డిస్టర్బ్ చేయరుకదా?" అన్నాను నవ్వుతూ.

"ఆ విషయం చెప్పలేను. పార్లమెంట్ లో చర్చలు జరుగుతున్నాయి. నేతాజీ సుభాస్ చంద్రబోస్ ని వెతికే ఎస్సైన్ మెంట్ నీకు అప్పగించవచ్చును."

నవ్వి తల ఊపాను "గుడ్ బై సర్!"

"గుడ్ లక్ ఫ్లాష్! హేవ నైస్ టైమ్ విత్ ది లిటిల్ గర్ల్!"

మాయా చేతిని పట్టుకుని బైటకి పరిగెత్తాను. ఇద్దరం డిపార్ట్ మెంట్ కార్లో ఎక్కాం. కారు స్టార్ట్ చేసి నాలుగైదు వీధులు దాటిన తర్వాత ఓ చోట రక్కన ఆపేశాను.

మాయ వింతగా చూసింది. "ఎందుకు ఆపేశావ్?"

"ముద్దు కావాలి" అన్నాను ఆమెను మీదకి లాక్కుంటూ.

మాయ నవ్వుతూ నన్ను చేత్తో వెనక్కి తోసింది. "ఇప్పుడు కాదు. చీకటిపడ్డాక."

"నీవన్నీ మాయ మాటలు! ఇప్పుడు అద్యాన్నగా ముద్దు కావాలి" అన్నాను—మాయ అకస్మాత్తుగా నా కౌగలిలోకివచ్చేసింది. మా పెదిమలు అతుక్కుపోయాయి. ఆమె చేతులు నా జుట్టులో కదులుతున్నాయి.

ఎక్కడికో తేలిపోతున్న అనుభూతి.

డోర్ మీద టకటక చప్పుడు...

కళ్ళు తెరిచాం. అదిరిపడ్డాం యిద్దరం.

ట్రాఫిక్ పోలీస్!

—: అయిపోయింది :—